వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 4, డిసెంబర్ 2023 16 పేజీలు



# ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



- వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య
- ఓట్ల లెక్కింపు అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఆర్ఓలతో సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*

ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలోని

16లో...

# ఓరుగల్లు హస్తగతం

- కాంగ్రెస్ జోరు, కారు బేజారు
- ఓటమిపాలైన రాజకీయ ఉద్దండులు
- కాంగ్రెస్‌కు పదిస్థానాలు. బిఆర్ఎస్‌కు రెండు
- తూర్పులో మూడో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్
- ఓటమిపాలైన పార్టీ పిరాయింపు దారుడు
- ఆరు గ్యారంటీలను నమ్మిన ప్రజలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముచ్చటగా మూడోసారి జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికల ఫలితాల్లో ఉద్యమాల ఖిల్లా, పోరుగల్లు అయినా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జోరు కొనసాగగా కారు బేజారైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 స్థానాలు ఉండగా పది నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా బిఆర్ఎస్ కేవలం రెండు స్థానాలకే పరిమితమైంది.**

మంత్రి ఎర్రబెల్లితో సహా సీనియర్ ఎమ్మెల్యేలు, రాజకీయ ఉద్దండులు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి పాలైనారు. శ్రీమితి సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫేస్టోను ప్రజలు నమ్మి హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓరుగల్లు ప్రజలు

2 పేజీలో...



























# ఓరుగల్లు హస్తగతం


**మొదటి పేజీ తరువాయి**

ప్రజలు ఓటమిని చవిచూపించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఫలితాల సరళిని పరిశీలిస్తే మంత్రి ఎర్రబెల్లి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన పాలకుర్తిలో మామిడాల యశ్విని రెడ్డి మంత్రి ఎర్రబెల్లిపై 47132 ఓట్లతో భారీ మెజార్టీ సాధించి అతిచిన్న వయస్సులో రాజకీయ ఉద్దండుడైన ఎర్రబెల్లిపై ఘన విజయం సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ రికార్డు సృష్టించింది. అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో గత నాలుగు పర్యాయాలు ఓటమి ఎరగని బీసీ నేతగా పేరున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌పై కాంగ్రెస్ సీనియర్





నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి 15337 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి కొండా సురేఖ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావుపై 15043 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించగా బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ మూడో స్థానానికి పరిమితమయ్యాడు.. అదేవిధంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి ఇటీవలనే కాంగ్రెస్ పార్టీలో చేరి టిక్కెట్ దక్కించుకొని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిపై 7941 ఓట్ల మెజార్టీతో





విజయం సాధించారు. అదేవిధంగా భూపాలపల్లి నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్య నారాయణరావు బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిపై 51975 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో కాలుమోపపోతున్నారు. అదేవిధంగా ములుగు నియోజకవర్గం దనసరి సీతక్క బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిపై 33700 మెజార్టీతో విజయం సాధించి హ్యాట్రిక్ సొంతం చేసుకున్నారు. నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ నాయకులు దొంతి మాధవరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై 18889 ఓట్లతో విజయం సాధించారు. వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్. నాగరాజు, బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్‌పై 20027 ఓట్లతో ఘన విజయం సాధించి మొట్టమొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. ఇతను విశ్రాంత ఐపీఎస్‌గా రిటైర్ అయి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరి సీనియర్ ఎమ్మెల్యే అయిన ఆరూరి రమేష్‌ను ఓడించి రికార్డు సృష్టించి నూతనంగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ 50171 ఓట్ల పైచిలుకుతో గెలుపొంది మొట్టమొదటిసారిగా





అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ ఉద్దండుడు ఓటమి ఎరుగని నేతగా పేరున్న డోర్నకల్ బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ 40438 ఓట్లతో గెలుపొంది కొత్తగా అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు. కాగా జనగామలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి


ప్రతాప్‌రెడ్డిపై 16418 ఓట్లతో విజయం సాధించారు. సీనియర్ రాజకీయ నేత మాజీ డిప్యూటి సీఎం, స్టేషన్ ఘన్‌పూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరపై 8233 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా ఈ ఎన్నికల ఫలితాల్లో ఓరుగల్లు హస్తగతం కాగా కాంగ్రెస్ జోరు కొనసాగి కారు పార్టీ బేజా రైంది. కాగా సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు గులాబీ పార్టీకి గుణపాఠం చెప్పారు. ఎందరో రాజకీయ ఉద్దండులుగా పేరొందిన వరుస విజయాలను నమోదు చేసిన నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల చేతుల్లో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. కాగా 2018లో భూపాలపల్లి నుండి కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ పిరాయించి బిఆర్ఎస్‌లో చేరిన వెంకటరమణారెడ్డికి ఈ సారి భూపాలపల్లిజయశంకర్ జిల్లా ప్రజలు గట్టి గుణపాఠం చెప్పి చిత్తుగా ఓడించారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో కథనోత్సవం బిఆర్ఎస్‌లో నైరాశ్యం...**

కాగా గత రెండు పర్యాయాలు ఓరుగల్లులో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ శ్రేణులుపది మంది బిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి పాలవ్వడంతో ఊహించని పరిణామాలకు బిఆర్ఎస్ అభ్యర్థులు కంగుతిన్నారు. గులాబీశిబిరంలో నైరశ్యం నెలకొంది. కాగా గెలుపొందిన పది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల అణుచరులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని చవిచూస్తున్నామని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

## ఆరు గ్యారంటీలే పార్టీని అధికారంలోకి తెచ్చాయి

**పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :**



పాల కుర్తి మండల కేంద్రంలో మామి డాల యశ్వినిరెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుపై 47,131ఓట్ల మెజా ర్టీతో గెలు పొంది నందుకు మండల కేంద్రంలో సంబ రాలు నిర్వ హించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తెచ్చాయని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వానికి సరిపడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవడంపై మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. బాణ సంచా కాల్చుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజావ్యతిరేక విధా నాలతో కేసీఆర్‌ను గద్దె దించారన్నారు. రాష్ట్రంలోపేద ప్రజల ప్రభుత్వం వచినచందని స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. రానున్న వందరోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని వారు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషం

**కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):**

కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే, చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ విషయానికొస్తే ప్రతిసారి తన ఓట్ల శాతం పెరుగుతుందన్నారు. తనను ఓడించాలనే లక్ష్యంతో ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకు, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసినోళ్ల పక్షానే ముస్లింలు ఓటేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా హిందూ సమాజమంతా ఆలోచించుకోవాలని సూచించారు. ఆదివారం సాయంత్రం ఫలితాలు వెలువడిన అనంతరం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల గోస పడుతున్న ప్రజలను చైతన్యం చేసేందుకు పోరాడింది బీజేపీ, లాభపడింది కాంగ్రెస్ అని, ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడినం అని, నాతోపాటు ఎంతోమంది కార్యకర్తలపై కేసులు పెట్టారని, దాడులు చేశారని, జైలుకు పంపారని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, దురదృష్టవశాత్తు ప్రజలు మమ్ముల్ని ఆదరించలేదని, అయినప్పటికీ కేసీఆర్ మూర్ఖత్వపు పాలన పీడ విరగడైనందుకు మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి గెలుపు

**- కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరపై 7779ఓట్ల మెజార్టీ**

**- 13, 14రౌండ్లు మినహా అన్నింటిలో కడియం ముందంజ**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి 8వేలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో భాగంగా మొత్తం 21రౌండ్లకు గాను 10,13,14,19,20 రౌండ్లు మినహా మిగతా రౌండ్లలో ముందంజలో ఉండి విజయం సాధించారు. కడియం శ్రీహరికి 1,01,239 ఓట్లు రాగా, తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి అయిన సింగపురం ఇందిరకు 93,209ఓట్లు వచ్చాయి. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలు తను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు గాను వారికి నేను రుణపడి ఉంటానని ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు.



**-స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి చెందిన ఓట్ల రౌండ్ల వివరాలు..:**

నియోజకవర్గంలోని అభ్యర్థులు బీఆర్ఎస్, కాంగ్రెస్ వారికి 21రౌండ్ల వారీగా లభించిన ఓట్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి... మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరికి 4915ఓట్లతో ముందంజలో ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు 3959ఓట్లు పోల్‌కాగా 956ఓట్ల మెజార్టీతో కడియం శ్రీహరి ముందంజలో ఉన్నారు. 2వ రౌండ్‌లో కడియంకు 4329ఓట్లు రాగా, ఇందిరకు 3846 ఓట్లు పోల్‌కాగా, 483ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 3వ రౌండ్‌లో కడియంకు 5665ఓట్లు రాగా, ఇందిరకు 3994 ఓట్లు పోల్‌కాగా, 1671ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 4వ రౌండ్‌లో కడియంకు 5280ఓట్లు రాగా, ఇందిరకు 4465 ఓట్లు పోల్‌కాగా, 815ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 5వ రౌండ్‌లో కడియంకు 5412ఓట్లు రాగా, ఇందిరకు 4287 ఓట్లు పోల్‌కాగా, 1125ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 6వ రౌండ్‌లో కడియంకు 5909ఓట్లు రాగా, ఇందిరకు 4358 ఓట్లు పోల్‌కాగా, 1551ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 7వ రౌండ్‌లో కడియంకు 5304ఓట్లు రాగా, ఇందిరకు 5056 ఓట్లు పోల్‌కాగా, 248ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 8వ రౌండ్‌లో కడియంకు 5701ఓట్లు రాగా, ఇందిరకు 5053 ఓట్లు పోల్‌కాగా, 648ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 9వ రౌండ్‌లో కడియంకు 5092ఓట్లు రాగా, ఇందిరకు 49686 ఓట్లు పోల్‌కాగా, 124ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 10వ రౌండ్‌లో కడియంకు 4390ఓట్లు రాగా, ఇందిరకు 4394 ఓట్లు పోల్‌కాగా, 4ఓట్ల తేడాతో ఇందిర మెజార్టీ సాధించారు. 11వ రౌండ్‌లో కడియంకు 5688ఓట్లు రాగా, ఇందిరకు 3993 ఓట్లు పోల్‌కాగా, 1695ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 12వ రౌండ్‌లో కడియంకు 4959ఓట్లు రాగా, ఇందిరకు 4392 ఓట్లు పోల్‌కాగా, 567ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 13వ రౌండ్‌లో కడియంకు 4371ఓట్లు రాగా, ఇందిరకు 4909 ఓట్లు పోల్‌కాగా, 538ఓట్లతో సింగపురం ఇందిర మెజార్టీ సాధించారు. 14వ రౌండ్‌లో కడియంకు 4574ఓట్లు రాగా, ఇందిరకు 5349 ఓట్లు పోల్‌కాగా, 755ఓట్లతో ఇందిర మెజార్టీ సాధించారు. 15వ రౌండ్‌లో కడియంకు 4516ఓట్లు రాగా, ఇందిరకు 3895 ఓట్లు పోల్‌కాగా, 620ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 16వ రౌండ్‌లో కడియంకు 4356ఓట్లు రాగా, ఇందిరకు 4506 ఓట్లు పోల్‌కాగా, 150ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 17వ



రౌండ్‌లో కడియంకు 4142ఓట్లు రాగా, ఇందిరకు 4519 ఓట్లు పోల్‌కాగా, 377ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 18వ రౌండ్‌లో కడియంకు 4326ఓట్లు రాగా, ఇందిరకు 4566 ఓట్లు పోల్‌కాగా, 240ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. 19వ రౌండ్‌లో కడియంకు 4008ఓట్లు రాగా, ఇందిరకు 4097 ఓట్లు పోల్‌కాగా, 89ఓట్లతో ఇందిర మెజార్టీ సాధించారు. 20వ రౌండ్‌లో కడియంకు 4848ఓట్లు రాగా, ఇందిరకు 5383 ఓట్లు పోల్‌కాగా, 535ఓట్లతో సింగపురం పైచేయి సాధించారు. 21వ రౌండ్‌లో కడియంకు 4054ఓట్లు రాగా, ఇందిరకు 3219 ఓట్లు పోల్‌కాగా, 835ఓట్లతో కడియం మెజార్టీ సాధించారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరికి మొత్తం ఓట్లు 1,01,239 పోల్ కాగా, ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు 93,209ఓట్లు లభించగా, కడియం శ్రీహరి 8030ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

# అవినీతిని అంతం చేయడానికి నిజాయితిని గెలిపించారు

**-నియోజకవర్గ ప్రజలను నా ప్రాణంగా చూసుకుంటా**

**-నేను ప్రమాణస్వీకరం చేసిన తర్వాత ప్రతి గ్రామాన్ని సందర్శిస్తా -తాజా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్**

సంగెం, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రజలు అవినీతిని అంతం చేయడానికి నిజాయితీని గెలిపించారని పరకాల నియోజకవర్గానికి కాంగ్రెస్ నూతనంగా ప్రమాణ స్వీకరం చేయబోయే తాజా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాల్లో పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై 8500 మెజార్టీతో విజయం సాధించిన అనంతరం కౌంటింగ్ చాంబర్‌లో ప్రకాష్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించి ప్రత్యేక రాష్ట్రం సాధిస్తే ప్రాణాలు అర్పించింది యువకులు అయితే రాష్ట్రాన్ని ముంచి సంపాదించింది దొర కుటుంబం అని ఈ రోజు అవినీతి కుటుంబాన్ని అంతం చేయడానికి రాష్ట్ర ప్రజలు కంకణబద్ధులై నిజాయితీని గెలిపించారని అన్నారు. నన్ను గెలిపించిన పరకాల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటానని పరకాల ప్రజలే నా ఊపిరి, వారే నా దేవుళ్ళు వారిని కంటిని రెప్పలా కపాడుకుంటానని నియోజకవర్గాన్ని వరంగల్ జిల్లాలోనే సంపూర్ణంగా తీర్చిదిద్ది ఆదర్శంగా చేసి చూపిస్తానని నాలో ఎలాంటి స్వార్థం అహంభావం, అహంకారం లేవని నా ఇంటి తలుపులు ఎల్లప్పుడు ప్రజావసరాల కోసం తెరిచే ఉంటాయని వారి శ్రేయస్సే నా ధ్యేయం అని నేను చేసే అభివృద్ధి పనులు ముందు ముందు పరకాల ప్రజలు చూస్తారని ఆయన అన్నారు. నేను పార్టీలకు అతీతంగా సేవ చేయడమే నా లక్ష్యం టెక్స్‌టైల్ పార్క్‌ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, భూములు కోల్పోయిన వారికి మరియు నిరుద్యోగులకు స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస చారి, పరకాల నియోజకవర్గ ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**--సంగెం గీసుగోండ మండలాల్లో హోరెత్తిన కాంగ్రెస్ సంబరాలు...**

పరకాల నియోజకర్గ ప్రస్తుత ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి విజయ ఢంకా మోగించడంతో సంగెం గీసుగొండ మండలాలలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో, నాయకుల్లో ఉత్సాహం పొంగి పొరలై ఆనందానికి అవధులు లేవు. బాణసంచాలతో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బాణసంచాలతో వెలుగులు జిమ్మాయి. ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

# భారీ మెజారిటీతో చింతకుంట విజయరమణారావు గెలుపు సంబరాలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో చింతకుంట విజయ రమణారావు భారీ మెజార్టీతో ఎన్నికైన సందర్భంగా మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాణా సంచాలు కాల్చి,అనంతరం స్వీట్లు పంపిణీ చేసిన ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా,అమరగాని సాయి గౌడ్,కళ్లెం నరసింహారెడ్డి,వడ్లూరి చంద్రమౌళి,నెరువట్ల రాజు,బెజ్జంకి రవి,నెరువట్ల దుర్గ స్వామి,ఎలకపల్లి మహేష్,నెరువట్ల మనోజ్,న్యాతరి ఆశిష్,మానుమండ్ల నరసయ్య,నెరువట్ల శంకరయ్య,మానుమండ్ల మల్లేశం,నేరువట్ల రాజయ్య, మొదుంపల్లి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఫలితాలలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ అస్తగతం చేసుకోవడాన్ని హర్షిస్తు ఆదివారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. దారిపోడువున ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజు, నాయకులు నుసురత్, ఖలీం, జుబేరు, యెల్లే బాలకృష్ణ, అక్బరోద్దిన్, గుడికాడి బాలయ్యలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ టిడిపి ఇంచార్జి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

విడుదలైన శాసన సభ ఎనికల ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గెలవడం శుభ సూచికమని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిడిపిలో ఉన్నప్పుడు రేవంత్‌రెడ్డితో మంచి సంబంధాలున్నాయన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని రేవంత్‌రెడ్డినే సిఎంగా ప్రకటించాలని రాత్రింబవళ్ళు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కష్టపడ్డారాని కాంగ్రెస్ లెజెండ్స్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలకు టెలిగ్రామ్ ద్వారా మెమోరండం పంపించినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుపై సంబురాలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

శాసన సభ ఎన్నికల ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సంపాదించి ప్రభుత్వంను ఏర్పాటు చేసుకోవడం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేత దిశగా కృషి చేసి అభ్యర్థుల విజయానికి మూలం కారణమైన పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డినే ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# మైలారంలో లారీ ద్విచక్ర వాహనం ఢీ..

**-ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**



గణపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త

గణపురం మండలంలోని మైలారం గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..గణపురం మండలం మైలారం గ్రామంలోని పెట్రోల్ బంకు సమీపంలో బుల్లెట్ బైక్, లారీ ఢీకొంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సాయికిరణ్(22), పవన్ కళ్యాణ్(21)లు బుద్ధారంలోని బంధువుల గృహ ప్రవేశానికి వచ్చి వెళ్తుండగా లారీ ఢీకొంది. దీంతో సాయికిరణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. పవన్ కళ్యాణ్‌కు కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయై పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రున్ని 108వాహనంలో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మచ్చ సాంభమూర్తి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా నాయకుడు శ్రీధర్‌బాబు..

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య**



మల్హార్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో తిరుగులేని ప్రజా నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని, ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలిచి మంథని చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన ప్రజలకు, పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కష్టపడడ్డ కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టోలో చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ప్రజాదరణ లేని నాయకులు ప్రజలను కులం పేరుతో, వివిధ రకాల మోసకారి మాటలతో నమ్మించాలని చూసిన కానీ ప్రజలు తమ విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పారని బడితల రాజయ్య అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, వల్లెంకుంట ఎంపిటీసీ ఏనుగు నాగరాణి, కొయ్యూర్ ఉపసర్పంచ్ మమత, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపురం గడ్డపై సత్తన్న కాంగ్రెస్ జండా

**-గణపురంలో కాంగ్రెస్ పార్టీ జోష్..**
**-గణపురం, బుద్ధారంలో నాయకుల సంబరాలు**

**గణపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపొందడంతో మండల మొత్తం సంబరాలు జరుపుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డిపై గండ్ర సత్యనారాయణ రావు 50వేల మెజార్టీ పైచిలుకుతో గెలుపొందడంతో నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు మండలమైన గణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్యాహ్నం ఐదు గంటల నుంచి రాత్రి 12గంటల వరకు ఘనంగా సత్యనారాయణ రావు గెలుపుపై సంబరాలు జరుపుకున్నారు. సత్యనారాయణ రావు తన జీవిత ఆశయమైనటువంటి గెలుపును సాధించారని, తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల ఆశయాలను సత్యనారాయణ రావు తీర్చాలని తెలిపారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు మరింత రెట్టింపు ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగపల్లి వేణుగోపాలరావు, కట్కూరి



శ్రీనివాస్, దూడపాక శంకర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, మామిళ్ల మల్లికార్జున్, ఆవుల రవి కిరణ్, పింగిలి సాధన్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోశాల మహేష్, జోదు ప్రదీప్, దేసు ప్రదీప్, గొర్రె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు



**మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూర్ కూడలిలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు డెంచనాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి అనుపెద్ది రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా అమరుడు కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య హాజరై మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 సంవత్సరంలో ఢిల్లీలో ప్రాణ త్యాగం చేసిన విశ్వబ్రాహ్మణ బీసీ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంత చారి తొలి అమరుడుని, రాష్ట్ర సాధనలో నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు నేనున్నాను అని ముందుకొచ్చి ప్రజల ఆశయాల కోసం ప్రత్యేక రాష్ట్రం గురించి తెలంగాణ రాష్ట్రం కావాలని రాష్ట్ర ప్రజలు, విద్యార్థులకు ఉద్యోగాలు రాక చాలా ఇబ్బంది పడ్డారు. కానీ ఎందరో మేధావులు అగ్ర నాయకుల వెనుకడుగు వేసిన తరుణంలో నేనున్నాను అని ముందుకు వచ్చి మన రాష్ట్రం గురించి తెలంగాణ సాధనలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత చారి ఆశయాలను కొనసాగించాలని, వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు చంద్ర చారి, సీనియర్ నాయకులు బ్రహ్మచారి, తిరుపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాము, మహేష్, రమణ చారి, సమ్మయ్య, మల్లయ్య, బీసీ సంఘం మండల సీనియర్ నాయకులు భద్రవు సమ్మయ్య, రాజమొగిలి, ఎస్సీ ముత్తయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలు భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించడం, కార్యకర్తల్లో జోష్ నింపింది. మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ అధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకోని, అధికారంలోకి రావడాన్ని హర్షిస్తూ ఆదివారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు చేస్తూ బాణసంచా కాలుస్తూ విజయోత్సవ ర్యాలీలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే



అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపుతో సమిష్టి విజయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీగా ఓట్లు రావడం పార్టీ కార్యకర్తలు స్వీట్లను పంచుకుంటూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, కామిడి రత్నాకర్ రెడ్డి, గుండెకారి శ్రీనివాస్, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, కాటేవుల సాయిలు, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్, అల్లం రాజు, బొజ్జం వేణు, చిలకల రాయకొమురు, గంగాధర్, రవీందర్, బుర్ర మల్లేష్, చిలుముల రాజమౌళి, క్యాతం రాజు, జంగా శ్రీధర్, మార్కండేయ, శృంగారపు రంగాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఉసిరిక వనంలో ఆధ్యాత్మిక శోభ..

**-కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాలు**

**కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని మేడిపల్లి అటవీలో గల ఉసిరిక వనంలో ఆదివారం కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు కలికోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, వన భోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కిరాణ వర్తక సంఘం నాయకులు, సభ్యులు కుటుంబ సమేతంగా చేరుకొని పలు ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు. ఆధ్యాత్మికతతో ఉంటూ స్వామి వారిని వేడుకున్నారు. అనంతరం ఉసిరిక వనంలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి లచ్చిరెడ్డి, అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, చిట్టూరి శ్రీనివాస్, శనిగరం మల్లారెడ్డి, ఇంద్ల మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కట్ల రాజయ్య, తోడె రాజిరెడ్డి, కిరాణ దుకాణ యాజమానులు పాల్గొన్నారు.



## కాటారం వార్త

### మండల వ్యాప్తంగా కాంగ్రెస్ జోరు



**మల్హర్‌రావు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

మంథని నియోజకవర్గంలో గల మల్హర్‌రావు మండలంలోని 15గ్రామ పంచాయతీలలో 22పోలింగ్ బూతుల ద్వారా నిర్వహించిన ఎన్నికల్లో ఈసారి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచింది. మండలంలో 18,431మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా అందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్‌కు 9,977ఓట్లు, బిఆర్ఎస్‌కు 6,811ఓట్లు, బిజేపికి 465ఓట్లు, బిఎస్‌పికి 210ఓట్లు పోలయ్యాయి. దీంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 3,166ఓట్ల మెజారిటీ కైవసం చేసుకుంది. ఎప్పుడూ కూడా బిఆర్ఎస్‌కు లీడ్ ఇచ్చే మండలకేంద్రమైన తాడిచర్ల ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 637ఓట్లు అధికంగా రావడం విశేషం. దీంతో మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకుల్లో నూతన ఉత్సాహంతో సంబరాలు జరుపుకున్నారు.

### కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**మొగుళ్లపల్లి (భూపాలపల్లి), డిసెంబర్ 3, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో పాటు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడంతో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. వేడుకల్లో నాయకులు ఎర్రబెల్లి పున్నంచందర్ రావు, ఏలేటి శివారెడ్డి, రఫీ, రాము, పోలంపెల్లి శంకర్, కాట్ల శ్రీనివాస్, మేరే జయపాల్, నిమ్మల తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకున్న సందర్భంగా ఆదివారం స్థానిక అంబేద్కర్ కూడలివద్ద కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, బృంగి శివకుమార్, సుంకరి యాదగిరి, శ్రవణ్‌రెడ్డి, దామెర లూకా, ఎడ్లనవీన్, అరుణ్‌రెడ్డి, ఉపాకిరణ్, అనిల్, రఘువంశీ పాల్గొన్నారు.

# పరకాలలో కాంగ్రెస్ నేతల సంబరాలు

పరకాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని అందుకున్న సందర్భంలో మిఠాయిలు పంపిణి చేశారు. బాణసంచా కాల్చారు. సంబరాలను నిర్వహించారు. ప్రధాన వీధుల్లో కార్యకర్తలు బాణాసంచాలు పేల్చారు. దశాబ్ధల తర్వాత పరకాలలో కాంగ్రెస్‌కు ప్రతినిధ్యం దక్కడంతో కార్యకర్తల్లో ఆనందానికి అవధులు లేవు. ప్రధాన వీధుల్లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు దద్దరిల్లాయి. రేవూరి ప్రకాష్‌రెడ్డి గెలవడంతో కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు పంచారు. డప్పుల నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్‌తో గద్దెనెక్కి.. బిజెపితో గద్దె దిగే..

- 20ఏళ్లు పాలించి.. ఇంటి మొఖం పట్టే.. స్వయంకృత అపరాధం కాదా...?
- 10రోజుల క్రితమే.. వార్త దినపత్రిక చెప్పిన జోస్యం నిజమైంది..


ఉద్యమాల పురటిగడ్డపై.. చేజేతులారా.. చేజారిపోతున్న కమలం



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

మహాభారత యుద్ధంలో ఆనాడు కర్ణుడు చావుకు సవలక్ష కారణాలు ఉన్నాయంటారు పెద్దలు.. ఇక్కడ కలియుగంలో ప్రజాస్వామ్యం ఉండడంతో ఓటు అనే ఆయుధంతో ప్రజలు నేతల తలరాతలు లిఖిస్తారు. ఆనాడు రాజకీయాలలో కరుడుగట్టిన ముద్దసాని దామోదర్‌రెడ్డిపై తెలంగాణ ఉద్యమం నడస్తున్న తరుణంలో టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ పేరుతో 2004లో కమలాపూర్ శాసనసభ్యునిగా ముద్దసానిపై పోటిచేసి కారు గుర్తుతో గద్దెనెక్కిన ఈటల రాజేందర్.. తన స్వయంకృత అపరాధంతో.. అందలాలు ఎక్కాలన్న అత్యాశతో గాలిలో తేలుతూ.. గాలి మేడలు కట్టి గాలిలోనే గల్లాంతై.. 20ఏళ్ల తర్వాత బిజెపి పార్టీ తరుపున పోటి చేసి ఎమ్మెల్యేగిరిని వదిలి ఇంటిమొఖం పట్టిన సంఘటన ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. గత 10రోజుల క్రితమే వార్త దినపత్రిక " ఉద్యమాల పురటిగడ్డపై.. చేజేతులారా.. చేజారిపోతున్న కమలం.. " అనే శీర్షికన ప్రచురింతమైంది. అయిన వార్తను తప్పుపట్టాడు.. కానీ, ఆయన మార్పు రాలేదు.. రాజకీయ భిక్ష పెట్టిన నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ ప్రాంతంలో ఈటల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓటమి పాలు కావడంతో చర్చోపర్చలు జరుగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ తరుపున రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటయితే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేస్తానన్న బిజెపి అధిష్టాన నిర్ణయం చాలా గొప్పది. అయినప్పటికి ఇక్కడ ఇంట్లో ఈగల మోత ఉండగా, బయట తానేదో.. తన రాజకీయ గురువైన కేసిఆర్‌పై పోటిచేసి ఆయనను ఓడిస్తానని, కాలికి కత్తి కట్టుకుని గజ్వేల్‌లో పోటి చేయడాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎంతమాత్రం సహించలేదు. కూటిలోని రాయి తీయలేనోడు.. ఏటిలోని రాయికోసం ప్రయత్నాలు చేయడం హుజురాబాద్ ప్రజలు తప్పుపట్టారు. ఈటల రాజేందర్ ఈ ప్రాంత ప్రజలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదాక 2014వరకు నియోజకవర్గ ప్రజలను ప్రతిపక్ష పార్టీ నేతగా ఉండి, ప్రజలను కన్నబిడ్డల్లాగే చూసుకున్నాడు. 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత ఈటల రాజేందర్ తనకు లభించిన స్థాయిని బంగారంలో పొదిగి ఉన్న రౌతులాగా, పొదిగి ఉండక, మంత్రి పదవులు రావడంలో రాష్ట్ర వ్యాప్తంగా సంపన్న కుటుంబాలు దగ్గర కావడంతో నియోజకవర్గ ప్రజలకు ఆయన క్రమంగా దూరమవుతూ వచ్చిన విషయం ఏనాడు వెనుతిరిగి చూసుకోలేదు. ఆయన దగ్గరకు నియోజకవర్గ ప్రజలు కరీంనగర్ వెళ్లిన, హైద్రాబాద్ ఇంటికి వెళ్లిన, సెక్రటరియేట్ వెళ్లిన ఆయన దగ్గర ఉన్న వందల మందిలో ఆయనకు ఓట్లు వేసే వారు 10మంది మాత్రమే ఉంటారు. మిగతా వారంత దేనికి అక్కరకు వచ్చే వారో.. ఏనాడు కూడా నియోజకవర్గ ప్రజల కోసం ఆలోచన చేయలే.. ఈటల రాజేందర్ ఇంటికి వెళ్లాలంటే అనాటి నుండి ఇనాటి వరకు బస్సులు ఉండవు.. రైళ్లు ఉండవు.. 5000 రూపాయలు ఖర్చు బరించి కారులోనే వెళ్లాలి. ఆయన కలుస్తాడో.. లేదో.. కన్నెత్తైన చూస్తాడో.. లేడో.. సానుభూతి పలుకులు పలికి.. " మంచిదే.. చేస్తానే.. చూస్తానే.." అంటూ సానుభూతి పలుకులు పలికి నియోజకవర్గం నుండి వెళ్లిన ఓటర్లు నారాజు చేసిన సంఘటనలు 20ఏళ్ల కాలంలో ఏన్నో ఏన్నెన్నో.. ఎప్పుడు నియోజకవర్గం నుండి సాధారణ, ద్వితీయ శ్రేణి ప్రజలు ఆయన వద్దకు వెళితే చిన్నచూపే.. ఆయనకు హైఫై క్యాడర్ ఉన్న వాళ్లతోనే మాట్లాడుతారు.. ఇలాంటి చేష్టల వల్ల అక్కడ కళ్లారా చూసిన నియోజకవర్గ ప్రజలు రోజు రోజుకు దూరం అవుతూ వచ్చారు. 2021లో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం, ఆరు మాసాల పాటు నియోజకవర్గంలో తిష్టవేసి ఎన్ని గ్యారడీ విద్యలు చేసిన ఈటల రాజేందర్ సిఎం కేసిఆర్ తనను భాదపెట్టిన తీరు మెడలు పట్టి గెంటివేసిన సంఘటనలను ప్రజల ముందు(భర్త చనిపోయిన స్త్రీ ఎంతో రోదిస్తుందో.. ఆ తీరులో ప్రజల ముందు) ఈటల రాజేందర్ రోదించడంతో ఆయనపై నియోజకవర్గ ప్రజలు ఎంతగానో సానుభూతిని పెంచుకున్నారు. ఆయనకు అండగా నిలిచారు. 1లక్ష 7వేల పై చిలుకు మెజార్టీతో ఈటల రాజేందర్‌ను బిజెపి ఎమ్మెల్యేగా గెలిపించి, హుజురాబాద్ గడ్డ నీతికి, ని జా యి తి కి మానవత్వానికి వెన్నంటి ఉండే ప్రాంతమని, దేశానికే చాటిచెప్పింది. ఆనాడు గెలిచి వెళ్లిన ఈటల రాజేందర్, రెండున్నర సంవత్సరాల పాటు నియోజకవర్గంలోని ప్రజల కష్టసుఖాలను పట్టించుకుంటే ఓట్టు... ఆయన వద్దకు వెళ్లాలంటే 5-10వేలు ఖర్చు బరించాల్సిందే.. అప్పటికే ప్రతిపక్ష బిజెపి పార్టీలో ఉన్న ఈటల రాజేందర్‌పై నియోజకవర్గంలో ప్రజలు సానుభూతి సన్నగిల్లుతూ వచ్చింది. ఏడుసార్లు గెలిపించి వచ్చాము.. ఇక ఆయన సేవలు చాలు అనుకుంటున్న తరుణంలో ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి తానేనంటూ.. ఇక్కడ హుజురాబాద్‌లో పోటి చేస్తా.. నన్ను మెడలు పట్టి గెంటివేసిన ముఖ్యమంత్రి కేసిఆర్‌పై గజ్వేల్‌లో పోటిచేస్తా... అంటూ కేసిఆర్‌పై ఇక్కడ.. అక్కడ రెండు చోట్ల పోటిచేయడాన్ని హుజురాబాద్ ప్రాంత ప్రజలు జీరి ణంచుకోలేకపోయారు. హుజురాబాద్ నియోజక వర్గంలో 45రోజుల ఎన్నికల క్యాంపెయిన్‌లో 3-4 సార్లు ఇలా గాలిలో వచ్చి.. అలా గాలిలో వెళ్లిపోయారు. మొత్తం ప్రచార భారం ఆయన సతీమణి ఈటల జమున రెడ్డి భుజస్కందాలపై వేసుకుని, విరోచిత పోరాటం చేసింది. ఆయన అందరికి చెప్పే మాటలు వేరు.. పాటించడంలో (కూరలో ఉల్లిగడ్డలు కోయ్యరాదు..) అన్న బ్రాహ్మణుని సామెతలాగా, డబ్బును, మద్యాన్నే నమ్ముకున్నాడు. ఈ సారి గతంలో కంటే అనేక వర్గాలను గుర్తించి, మచ్చిక చేసుకోవడంలో ఈటల మొదటి వరుసలో ఉన్న మనకు అందుబాటులో ఉంటలేడు.. బిజెపి అధికారంలోకి వస్తదో.. రాదో.. ఈయన సిఎం అయ్యేది దేవుడేరుగు.. అంటూ ప్రజలు నెలరోజుల పాటు చర్చోపర్చలు జరిపారు. అయిన రెండు చోట్ల (హుజురాబాద్, గజ్వేల్) గెలుస్తున్నానని, ఎక్కడ రాజీనామా చేయాలో.. తదుపరి ప్రకటిస్తానంటూ సుడిగాలిలా ఇళ్ల విడిచి, బయట తిరిగాడు. నుండి 2023 డిసెంబర్ 3వ తేది వరకు 20 సంవత్సరాల పాటు ఈటల రాజేందర్ మంత్రిగా, శాసనసభ్యునిగా పాలన సాగించాడు. ఈ ప్రాంత ప్రజలు రాజకీయంగా బాగా చైతన్యవంతమైన ప్రజలు ఒక్కసారి స్నేహానికి ప్రాణమిస్తే కడదాక చేయుతనిస్తారు.




## ఆర్టీసి కార్మికులను ఆరిగోస పెట్టిన బిఆర్ఎస్

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఆర్టీసి కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం అరిగోస పెట్టి హింసించి వందలాది మంది చావులకు కారకులైన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మా ఆర్టీసి కార్మికుల పాపం, ఉసురు తగిలి ఓడిపోయిందని టిఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి వెంకన్న అన్నారు. తెలంగాణ ఫలితాలను కాంగ్రెస్ పార్టీ విజయాన్ని స్వాగతిస్తున్నామని, రాభోయే కాంగ్రెస్ కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసి కార్మికులు పెండింగ్ సమస్యలన్నింటిని మొదటి క్యాబినెట్ సమావేశములోనే పరిష్కరించి, కార్మికుల్లో ఉన్న ఇన్నేండ్ల దు:ఖాన్ని పోగొట్టి వారి ముఖములో చిరు నవ్వులు నెలకొలుపుతారని అన్నారు.

## ఎదిగిన కొద్ది ఒదిగి...! కుంగిన మానై!

పరకాల- ప్రభాతవాతతర్త:

ఒకసారి ఓటమి... మరోసారి గెలుపు... అనంతరం మలుపు.. బిఆర్ఎస్‌లో కొనసాగిన నేత... పతనమైన ఉంఆంతమిది. నేనే రాజు, నేనే మంత్రి అన్న తరహాలో వ్యవహరించిన ఆ నేతకు జనం చరమగీతం పాడారు. ఇది పరకాల సెగ్మెంట్ ఓటర్ల తీర్పు, నూతన అధ్యాయానికి మార్పు. ఇక్కడ నేనే రాజు ననే విర్రవీగిన ఆ నాయకుడి తలరాతకు పరకాల జనం మార్చేశారు. గీసూండ ప్రాంతంలో రైతుల భూములను లాక్కోవడం, రైతుల భూముల గుండా గ్రీన్ ఫీల్డ్ హైవే ఇలాంటి పనులు రైతుల శాపానికి పాల్పడ్డాయి. అందుకు నిరసనగా రైతాంగం కూడా ఎమ్మెల్యే బరిలో నిలిచారు. తాము గెలిస్తే తమ హక్కులను తామే పొందుతామని బరిలో నిలిచారు. ఈ క్రమంలో 28 మంది పరకాల సెగ్మెంట్‌లో పోటీకి తలబడ్డారు. అయినా రైతులకు ప్రజలకు అండగా నిలుస్తామని వాగ్ధానం చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. ఇది ఒక్కడ ప్రధాన రచ్చనీయాంశంగా మారింది. ప్రాంతీయ పార్టీలకు రెండు సార్లు అవకాశం లేదన్న సత్యం నిజమైంది. దట్సాల్!

## శ్రీకాంతాచారికి కొవ్వొత్తులతో ఘనంగా నివాలి

గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారికి తెలంగాణ విద్యావంతుల వేధిక ఆద్వర్యంలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళ్ళు అర్పించారు. శ్రీకాంతాచారి వర్ధంతిని సందర్భంగా ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపంవద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళ్ళు అర్పించి ఈసందర్భంగా తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాద్యక్షులు జంపాలవిశ్వ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టి ఓటమీ తొమ్మిదన్నరయేండ్ల దోపిడి పీడన దొరల నియంతృత్వ ప్రభుత్వ కూల్చడంలో తెలంగాణ రాష్ట్రప్రజల విజయంగా అభివర్ణించారు. ఈవిజయం తెలంగాణ అమరవీరులకు అంకితం చేస్తున్నట్లు రానున్న ప్రభుత్వం మెనిఫెస్టో పథకాలను అమలు చేస్తు ఉద్యమకారుల అకాంక్షలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విద్యావంతుల వేధిక జిల్లా నాయకులు వజ్రం నాగేశ్వరరావు, తోడేటి శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, యాకూబ్‌పాష, గుండ్లపల్లి సంపత్, మహ్మద్ యాకూబ్‌పాష, రాందాస్, కాముని శ్రీనివాస్, రూపం శంకర్, తదితరులున్నారు.



# నర్సంపేట గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా




**-19వేల మెజార్టీతో గెలుపొందిన దొంతి**

**-సంబరాల్లో మునిగిన కాంగ్రెస్ శ్రేణులు**





**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

శాసన సభ ఎన్నికల్లో హోరాహోరిగా సాగిన పోటీలో ఎట్టకేలకు కాంగ్రెస్ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి 19376 ఓట్ల మెజార్టీతో గెలుపొంది నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచు కోటలా ఉన్న నర్సంపేటలో 1994 నుంచి బూర్జువ పార్టీలు పాగా వేసి అధికారాన్ని కైవసం చేసుకోవడం మొదలుపెట్టింది. 1972 నుంచి 1994 వరకు ఏకంగా ఐదు సార్లు కమ్యూనిస్టు యోదుడు ఓంకార్ గెలుపొందగా 1994లో తెలుగుదేశం పార్టీ తరుపున రేవూరి ప్రకాష్‌రెడ్డి 99లో తిరిగి ఆయనే రెండోసారి గెలుపొందారు. 2004లో బిఆర్ఎస్ పార్టీ తరుపున కాంబంపాటి లక్ష్మారెడ్డి గెలుపొందారు. 2009లో మహ కూటమి తరుపున రేవూరి మూడోసారి 2014లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో దొంతి మాధవరెడ్డి స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2018లో టిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన దొంతి మాధవరెడ్డి గెలుపొందారు. ఆదివారం వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి మూడు రౌండ్లలలో బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదిక్యాన్ని కనబర్చగా అక్కడి నుండి ఏకంగా 21 రౌండ్ల వరకు దొంతి మాధవరెడ్డి ప్రతి రౌండ్‌కు మెజార్టీని సాధించారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా మార్పు కోరుకున్నట్లే ఇక్కడ కూడా మార్పును కోరుకొని దొంతికి పట్టం కట్టారు. ఓటింగ్ సరళిని రౌండ్ల వారిగా పరిశీలిస్తే ఇవిధంగా ఉన్నాయి. మొదటి రౌండ్ కాంగ్రెస్ 4233 ఓట్లు బిఆర్ఎస్ 4573 ఓట్లు, రెండో రౌండ్ కాంగ్రెస్ 8692 ఓట్లు బిఆర్ఎస్ 9085 ఓట్లు, మూడో రౌండ్ కాంగ్రెస్ 13197, బిఆర్ఎస్ 13336, నాల్గో రౌండ్ కాంగ్రెస్ కాంగ్రెస్ 17529 ఓట్లు బిఆర్ఎస్ 17366, ఐదో రౌండ్ కాంగ్రెస్ 22141 ఓట్లు బిఆర్ఎస్ 22115 ఓట్లు, ఆరవ రౌండ్ కాంగ్రెస్ 26557 ఓట్లు బిఆర్ఎస్ 26570 ఓట్లు, 7వ రౌండ్ కాంగ్రెస్ 32533 ఓట్లు బిఆర్ఎస్ 31273 ఓట్లు, 8వ రౌండ్ కాంగ్రెస్ 38035 ఓట్లు బిఆర్ఎస్ 35727 ఓట్లు, 9వ రౌండ్ కాంగ్రెస్ 43484 ఓట్లు బిఆర్ఎస్ 40388, పదవ రౌండ్ కాంగ్రెస్ 48500 ఓట్లు బిఆర్ఎస్ 44260 ఓట్లు, 11వ రౌండ్ కాంగ్రెస్ 53435ఓట్లు బిఆర్ఎస్ 47909 ఓట్లు, 12వ రౌండ్ కాంగ్రెస్ 59613 ఓట్లు బిఆర్ఎస్ 51745 ఓట్లు, 13వ రౌండ్ కాంగ్రెస్ 65746 ఓట్లు, బిఆర్ఎస్ 55720 ఓట్లు, 14వ రౌండ్ కాంగ్రెస్ 70620 ఓట్లు బిఆర్ఎస్ 59171 ఓట్లు, 15వ రౌండ్ కాంగ్రెస్ 77055 బిఆర్ఎస్ 62786, 16వ రౌండ్ కాంగ్రెస్ 82301, బిఆర్ఎస్ 66948 ఓట్లు, 17వ రౌండ్ కాంగ్రెస్ 87061 బిఆర్ఎస్ 71153, 18వ రౌండ్ కాంగ్రెస్ 92017 బిఆర్ఎస్ 75422, 19వ రౌండ్ 97125, బిఆర్ఎస్ 79625, 20వ రౌండ్ కాంగ్రెస్ 101871 బిఆర్ఎస్ 83912, 21వ రౌండ్ 103181, బిఆర్ఎస్ 85001 ఓట్లు సాధించారు. దొంతి మాధవరెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలుపుకొని 19376 ఓట్లతో గెలుపొందారు. దీంతో నర్సంపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించు కున్నారు.

**నల్లబెల్లిలో..**

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎన్నికల ఫలితాల్లో నర్సంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు బాణాసంచాలు పేల్చి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి గెలుపొందడంతో మండలంలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి స్వగ్రామం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే మండల కేంద్రం చెన్నారావుపేట, అక్కల్‌చెడతో పాటు వివిధ గ్రామాల్లో బాణాసంచాపేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్‌ల ఆధ్వర్యంలో హర్షాతిరేకం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన వ్యక్తి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఎంతో గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యమే బీఆర్ఎస్‌కు పట్టిన గతి



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారులను పట్టించుకోక పోవడం వల్లే బిఆర్ఎస్ ప్రభుత్వానికి నేడు రాష్ట్రంలో ఈ గతి పట్టిందని తెలంగాణ జనమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ గెలుపు పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తు ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫేసర్ కోదండరాం సారథ్యంలో పార్టీతకతీతంగా జేఏసీగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలందరు వ్యాపాం వేత్తలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు విద్యాసంస్థలు లాయర్లు, డాక్టర్లు ఇంజనీర్లు, విద్యార్థులు అందరు ఏకమై కోదండరాం సార్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని దుర దృష్టకరం దాదాపు 1200 పై చిలుకు విద్యా ర్థులు వారి ప్రాణాలు త్యాగం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం అదే అదునుగా టిఆర్ఎస్ ఉద్యమాన్ని హైజాక్ చేసి రెండు సార్లు తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి రెండు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. కాని తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగని కృషి చేసిన ఉద్యమకారు లను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగులను విస్మరించి వారి ప్రాణాలతో చలగాటమాడిందన్నారు. అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు చిత్తుగా ఓడించారని ఆయన అన్నారు.

# 56ఏండ్ల తర్వాత నర్సంపేటలో గెలిచిన హస్తం



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి అనూహ్యామైన విజయం సాధించడంతో నర్సంపేట నియోజకవర్గంలో 56 ఏండ్ల తర్వాత హస్తం గుర్తుతో గెలుపొందిన సంఘటన చోటుచేసుకుంది. 1967లో కాంగ్రెస్ పార్టీ తరుపున కేఎస్. రెడ్డి గెలుపొందినప్పటికి ఆయనకు చేతి గుర్తు కాకుండా వేరే గుర్తుపై గెలుపొందారు. తర్వాత 1972 నుంచి 94 వరకు కాంగ్రెస్ పార్టీ ఓడిపోతూనే ఉంది. 2014లో దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ ఆశించినప్పటికి అదిష్టానం ఇవ్వకపోవడంతో కత్తివెంకటస్వామికి కేటాయించగా చేయి గుర్తు మరోసారి ఓడిపోయింది. దొంతి మాధవరెడ్డి ఆటో గుర్తుతో గెలుపొందినప్పటికి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తరుపున టిక్కెట్ తెచ్చుకున్న మాధవరెడ్డికి చేయి గుర్తు వచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడి చేయి గుర్తుపై అనూహ్యామైన విజయం సాధించడంతో సుధీర్ఘకాలం అనంతరం నర్సంపేటలో చేయి గుర్తు ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు.. ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆర్టీసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నిండబోతుందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ఒక ప్రకటణలో హర్షం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల కాలంలో కేసిఆర్ ఒక్క రూపాయి జీతం పెంచకుండా ఆర్టీసి ఉద్యోగుల ఆకలి చావులకు కారణమయ్యాడని ఆయన దుయ్యబట్టారు. 2019లో 55 రోజుల సమ్మెలో కేసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా 40మంది ఆర్టీసి ఉద్యోగులకు కారణమయ్యాడని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆర్టీసి ఉద్యోగులకు రావలసిన రెండు ప్రధానమైన పెండింగ్ పీఆర్సీలను బకాయిలను అమలు చేయకుండా కేసిఆర్ ఆర్టీసి ఉద్యోగులను నట్టేట ముంచాడన్నారు. ఇక ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో ఆర్టీసి కార్మికుల కష్టాలు, సమస్యలు తీరే మంచి రోజులొచ్చాయని వేణు సంతోషం వ్యక్తం చేశారు.

## అవినీతి పాలన పోవాలని కాంగ్రెస్‌కు పట్టం కట్టారు: దొంతి



**నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించాలనే లక్ష్యంతోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం విజయం గెలుపొందిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తన గెలుపుకు అంకితం చేస్తున్నానని అన్నారు. ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాభోయే ఐదేళ్లలో ప్రభుత్వ సహకారంతో నర్సంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, నిత్యం ప్రజాసమస్యలపై స్పందిస్తానని అన్నారు.

## కాంగ్రెస్ గెలుపు పట్ల సంబరాలు చేసుకుంటున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు3 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రంలోనూతన ప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో విజయం సాధించినందుకు కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం యూనివర్శిటీ మొదటి గేటు వద్ద ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ సిహెచ్.రాజ్‌కుమార్, జరుపుల చందులాల్, డాక్టర్ నాగయ్య, చంద్రశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి..!

**-దుబార చేసే నిధుల కంటే కార్మికుల కష్టాలే ఎక్కువ -నిత్యం గ్రామాల్లో సేవలందిస్తున్న ఎంపీవో -ఆరోగ్యాన్ని సైతం తప్పించుకోకుండా చెత్తా చెదారం ఎత్తివేత -పాలకులు పట్టించుకుని జీతాలు పెంచాలి**





**మేడారం, ప్రభాతవార్త :**

గ్రామాల్లో పనిచేస్తున్న జీపీ కార్మికులు సేవలు వెలకట్టలేనివని పలు స్వచ్ఛంద సంస్థలు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు అంటున్నారు. రోడ్ల వెంబడి ప్రయాణికులు తినగా మిగిలిన వ్యర్థపదార్థాలు పడవేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా రకరకాల దుకాణాలు నడుస్తున్నాయి. వీటిని ముందట పడవేసినా చెత్తా చెదారం ఇవన్నీ రోడ్ల వెంబడి పేరుకుపోతున్నాయి. రోడ్లన్ని అధ్వానంగా కనిపిస్తున్నాయి. వర్షాలకు తడిసి ఎండకు ఎండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈ వ్యర్థ పదార్థాలు వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురి కాకుండా జీపీ కార్మికులు పనిచేస్తున్నారు. తాడ్వాయిలోని ప్రధాన రోడ్లు పైతాడ్వాయి నర్సింగాపురం, ఇందిరానగరం గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని చీపుర్లతో ఊడ్చి తట్టల్లో వేసి ట్రాక్టర్‌లతో పడవేస్తున్నారు. డంపింగ్ యార్డుల్లో వేసిన చెత్తను తగలబెడుతున్నారు. వారం రోజులుగా పారిశుద్ధ్య పనులను గ్రామపంచాయతీ కార్మికులు, ఆరుగురు మహిళలు, నలుగురు మగవాళ్ళు పనులు చేస్తున్నారు. ఎంపీవో శ్రీధర్‌రావు, ఈ పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి రేగా రాజశేఖర్ ప్రణాళికాబద్ధంగా పనులు చేపిస్తున్నారు. ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ఈ పారిశుద్ధ్య పనులు దోహదపడుతున్నాయి. మురికి కుంటల్లో దుర్వాసన రాకుండా దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్‌ను చల్లుతున్నారు. చాలి చాలని జీతాలతో జీవితాలను నెట్టకొస్తున్నారు. మురికి కూపాలుగా మారిన చెత్తకుప్పల వాసన భరిస్తూ పనులు చేస్తున్నారు. వాళ్ళ ప్రాణాలను పణంగా పెట్టి పనులు చేయడం గర్వించదగ్గ విషయమని జిల్లా అధికారులు ప్రశంసిస్తున్నారు. పాలకులు మాత్రం ఎన్నో నిధులను ప్రజలకు పనికిరాని పనులను చేపట్టి దుబార చేస్తున్నారు. కార్మికుల కష్టాలను గుర్తించిన దాఖలాలు లేకుండా పోతున్నాయి. గ్రామాలను, రోడ్లను, పరిశుభ్రంగా ఉంచుతున్నారు.

# ఈ సారి అడవి ఉత్పత్తుల కొనుగోలు జరిగేలా..?

**-గ్రామాల వారీగా పర్యటిస్తున్న జీసీసీ ఉన్నతాధికారులు -డీపోల వారీగా సిద్ధం కావాలని సేల్స్‌మెన్‌లను ఆదేశాలు -వారం దాటినప్పటికి తెరవని జీసీసీ డీపోలు -మార్కెట్‌లో అటవి దినుసులు పడిపోయినట్లేనా ?**



**మేడారం, ప్రభాతవార్త :**

ఈ సారి అటవీ ఉత్పత్తుల కొనుగోలు జరిగేనా ..? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నవంబర్‌లో ఈ కొనుగోళ్ళపై అధికారులు దృష్టి పెడితే డిశంబర్ - జనవరిలో గిరిజనులు సేకరించిన అటవి ఉత్పత్తులను డిపోలకు తెస్తుంటారు. అదే ముందు దృష్టి ఉన్నట్లయితే జీసీసీ ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందించడమే ఆలస్యంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఐటిడిఏ పరిధిలోని ఏటూరు నాగారం సబ్ డివిజన్‌లో 9 మండలాలు ఉన్నాయి. ప్రస్తుతం కాటాపురం ఏరియా, నార్లాపురం ఏరియాలో మేనేజర్ దేవునాయక్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు గ్రామాలను సందర్శించి అటవి ఉత్పత్తుల సేకరణపై అవగాహన కల్పించారు. అడవిలో సహజ సిద్ధంగా లభించే అటవి ఉత్పత్తులు, ముష్టి గింజలు, చిల్లగింజలు, నరమామిడి, తైసుబంక, చీపుర్లు సేకరించి ఇండ్లలో వాటిని ఆరబెట్టాలి. వారం తరువాత సమీపంలోని జీసీసీ డిపోలకు తీసుకువచ్చి విక్రయిస్తారు. వీటి ద్వారా గిరిజన ప్రజలు లబ్ధి పొందుతారు. ఇట్టి విక్రయాల ద్వారా వచ్చిన డబ్బులతో ఇండ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చు. నిత్యావసరాలకు కావాల్సిన బియ్యం, ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకుంటారు. ఇదిలా ఉండగా అటవీ ఉత్పత్తులు కొనుగోలు ఈ సారి జరిగేనా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 15 రోజుల కిందటే అన్ని రకాల ఉత్పత్తుల ధరలు తగ్గాయి. ఈ కారణం కొనుగోలుపై చూపుతుందనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం అన్ని గ్రామాలలో తెలిస్తే గిరిజన ప్రజలు సేకరించిన అటవి ఉత్పత్తులను తీసుకువచ్చేనా అందుకు కావాల్సిన ఏర్పాట్లను జీసీసీ సేల్స్ మెన్‌లు తెచ్చే విధంగా అవగాహన కల్పించాల్సి ఉంటుంది. గ్రామాలలోని డీపోలు తెరిచినట్లు అయితే సమీప గ్రామాల గిరిజన దృష్టికి వెళ్ళే అవకాశాలు ఉన్నాయి.

# ఘనంగా డివిజన్‌లో బిఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



**మెట్‌పల్లి / ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :**

విడుదలైన శాసన సభ ఎన్నికల ఫలితాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ ప్రత్యర్థులపై భారీ మెజార్టీ 10,305 ఓట్లతో గెలవడంపై బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు ఆదివారం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ విడుదలైన ఫలితాలు బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలవడం హర్షణీయమని తెలిపారు. ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధిని ప్రజలు, యువత గుర్తించి బిఆర్ఎస్‌కే పట్టం కట్టారాని అనందం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో కౌని ్సలర్లు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వెంకటాపూర్‌లో 559 ఓట్ల కాంగ్రెస్ అధిక్యం



**వెంకటాపూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ కంటే 559 ఓట్ల మెజార్టీ సాధించింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దనసరి అనసూయ సీతక్కకు 101 పోలింగ్ బూత్‌లో 465, 102 పోలింగ్ బూత్‌లో 466, 103 పోలింగ్ బూత్ లో 495, 104 పోలింగ్ బూత్‌లో 473, 107 పోలింగ్ బూత్‌లో 373 ఓట్లు మొత్తం కలిపి 2272 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి 101 పోలింగ్ బూత్‌లో 365, 102 పోలింగ్ బూత్‌లో 419, 103 పోలింగ్ బూత్‌లో 306, 104 పోలింగ్ బూత్ లో 354, 107 పోలింగ్ బూత్‌లో 269 ఓట్లు మొత్తం కలిపి 1713 ఓట్లు వచ్చాయి.

## కాంగ్రెస్ నాయకులు సంబరాలు

**పెగడపల్లి - ప్రభాతవార్త :**



ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టపాకాయాలు పేల్చి నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, చెట్ల కిషన్, కుంచె రాజేంధర్, చాట్ల ప్రశాంత్, కొండ రామగౌడ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా.కల్వకుంట్ల సంజయ్‌కు ధృవీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

విడుదలైన ఎన్నికల ఫలితాల్లో కోరుట్ల నియోజకవర్గంలో గెలుపొందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ గెలవగా ఆయనకు ఎన్నికల ఆధికారులు ధృవీకరణ పత్రమును ఆదివారం అందజేశారు. ఈ మేరకు డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ చేసిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు బిఆర్ఎస్‌ను మళ్ళీ ఆదరించడం పట్ల తాను సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకంతో కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే బిఆర్ఎస్‌కు భారీ మెజార్టీ అందజేసి తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ములుగులో సీతక్క ఘన విజయం

**33,700 భారీ మెజార్టీతో గెలుపు**
**సీతక్కకు వచ్చిన మొత్తం ఓట్లు 1,00,909**
**బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతికి 68,327**
**ప్రజల మనిషికే పట్టం కట్టిన ములుగు ప్రజలు**
**ములుగు లో సంబరాలు జరుపుకున్న కాంగ్రేస్**

*ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*

అసెంబ్లీ ఎన్నికలో ములుగు నియోజకవర్గంలో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్క ఘన విజయం సాధించింది. ప్రతిపక్షం హోదాలో నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసిన దనసరి అనసూయ అలియాస్ సీతక్కను నియోజకవర్గ ప్రజలు 33,700 ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించారు. సీతక్క గెలుపుతో కాంగ్రేస్ పార్టీ శ్రేణులు ములుగుతో పాటు జిల్లాలోని పలు గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌లో మొదటి రౌండ్‌లో కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు 5233 ఓట్లు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతికి 3523 ఓట్లు, బిజెపి అభ్యర్థి డా. అజ్మీర ప్రహ్లాద్ కు 239 ఓట్లు, రెండవ రౌండ్‌లో సీతక్కకు 4968 ఓట్లు, బడే నాగజ్యోతికి 3367 ఓట్లు, డా.అజ్మీర ప్రహ్లాద్‌కు 287 ఓట్లు, మూడవ రౌండ్‌లో సీతక్కకు 4227 ఓట్లు, బడే



నాగజ్యోతికి 2793 ఓట్లు, ప్రహ్లాద్‌కు 140 ఓట్లు, నాలుగవ రౌండ్‌లో సీతక్కకు 4956 ఓట్లు నాగజ్యోతికి 4330 ఓట్లు, ప్రహ్లాద్‌కు 195 ఓట్లు, ఐదవ రౌండ్‌లో సీతక్కకు 4318 ఓట్లు, నాగజ్యోతికి 2198 ఓట్లు, ప్రహ్లాద్‌కు 170 ఓట్లు, ఆరవ రౌండ్‌లో సీతక్కకు 4065 ఓట్లు, నాగజ్యోతికి 3227 ఓట్లు, ప్రహ్లాద్ 358 ఓట్లు, ఆరవ రౌండ్‌లో సీతక్కకు 4065 ఓట్లు, నాగజ్యోతికి 3227, ప్రహ్లాద్‌కు 358 ఓట్లు, ఏడవ రౌండ్‌లో సీతక్కకు 4395 ఓట్లు, నాగజ్యోతికి 2614 ఓట్లు, ప్రహ్లాద్‌కు 435 ఓట్లు, ఏనిమిదవ రౌండ్‌లో సీతక్కకు 4986 ఓట్లు, నాగ జ్యోతికి 3781 ఓట్లు, ప్రహ్లాద్‌కు 302 ఓట్లు, తొమ్మి దవ రౌండ్‌లో 4900 ఓట్లు, నాగజ్యోతికి 3512 ఓట్లు, ప్రహ్లాద్‌కు 180 ఓట్లు, పదవ రౌండ్‌లో 5018 ఓట్లు, నాగజ్యోతికి 2975 ఓటు ,, ప్రహ్లాద్‌కు 342 ఓట్లు, పదకొండవ రౌండ్‌లో సీతక్కకు 6120 ఓట్లు, నాగజ్యోతికి 3967, ప్రహ్లాద్‌కు 315 ఓట్లు, పన్నెండవ రౌండ్‌లో సీతక్కకు 5735 ఓట్లు, నాగజ్యోతికి 3810 ఓట్లు, ప్రహ్లాద్‌కు 217 ఓట్లు, పదవ రౌండ్‌లో సీతక్కకు 4733 ఓట్లు, నాగజ్యోతికి 2939 ఓట్లు, ప్రహ్లాద్‌కు 313 ఓట్లు, పద్నాగవ రౌండ్‌లో సీతక్కకు 4628 ఓట్లు, నాగజ్యోతికి 2837 ఓట్లు, ప్రహ్లాద్‌కు 146 ఓట్లు, పదిహేనవ రౌండ్‌లో సీతక్కకు 3474 ఓట్లు, నాగజ్యోతికి 3431 ఓట్లు, ప్రహ్లాద్‌కు 391 ఓట్లు, పదహారవ రౌండ్‌లో సీతక్కకు 4429 ఓట్లు, నాగజ్యోతికి 3324 ఓట్లు, ప్రహ్లాద్‌కు 562 ఓట్లు, పదిహేడవ రౌండ్‌తో కలిపి సీతక్కకు వచ్చిన మొత్తం ఓట్లు 80,980, నాగజ్యోతికి వచ్చిన మొత్తం ఓట్లు 56,923, ప్రహ్లాద్‌కు వచ్చిన మొత్తం ఓట్లు 4787 రాగా, బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిపై సీతక్క 24,057 ఓట్ల అధిక్యంలో ఉంది.



పద్దెనిమిదవ రౌండ్‌లో 4974 ఓట్లు, నాగజ్యోతికి 2868 ఓట్లు, ప్రహ్లాద్‌కు 114 ఓట్లు, పందోమి మ్మదవ రౌండ్‌లో సీతక్కకు 4696 ఓట్లు, నాగజ్యోతికి 2224, ప్రహ్లాద్‌కు 104 ఓట్లు, ఇరవ రౌండ్‌లో సీతక్కకు 4208 ఓట్లు, నాగజ్యోతి 2646 ఓట్లు, ప్రహ్లాద్ 124 ఓట్లు, ఇరవ ఒకటవ రౌండ్‌లో సీతక్కకు 3232 ఓట్లు, నాగజ్యోతికి 2214 ఓట్లు, ప్రహ్లాద్‌కు 67 ఓట్లు, ఇరవ రెండవ రౌండ్‌లో సీతక్కకు 2819 ఓట్లు, నాగజ్యోతికి 1452 ఓట్లు, ప్రహ్లాద్‌కు 66 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ లో సీతక్కకు 1358 ఓట్లు, నాగజ్యోతికి 240 ఓట్లు, ప్రహ్లాద్‌కు 126 ఓట్లు వచ్చాయి. మొత్తంగా కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు 1,00,909 ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతికి 68,327 ఓట్లు వచ్చాయి. కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి కంటే 33,700 మెజార్జీ వచ్చింది.

# అహంకారాన్ని అణిచివేసిన పరకాల

**పదేళ్ల తర్వాత అనూహ్య తీర్పు!**

*పరకాల- ప్రభాతవార్త:*

ఒకప్పుడు పరకాల సెగ్మెంట్ కాంగ్రెస్ కంచుకోటగా ఉండేది. ప్రాంతీయ పార్టీ అయిన టీడీపీ రెండు పర్యాయాలు అధికారం చేపట్టగా అది కూడా అంతరార్ధంగా అదృష్యమైంది. తెలంగాణ నినాదంతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ రెండు పర్యాయాల పాలనలో బిఆర్ఎస్‌గా అవతరించి పతనమైన ఉదాంతమిది. నాటి కాంగ్రెస్ పాలనలో పరకాల సెగ్మెంట్ ప్రశాంత జీవనం కొనసాగింది. 9 రకాల నిత్యవసర సరుకులను అందించింది. ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేంద్రం ఇచ్చే బియ్యాన్ని తాము ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకులు దొడ్డ బియ్యం పిఫి చేసి నేడు సన్న బియ్యం ఇస్తామని వాగ్ధానం చేసిన జనం నమ్మకపోవడం గమనార్హం. కాంగ్రెస్ లక్కీ గ్యాస్ సిలిండర్ అంది. బిఆర్ఎస్ రూ.400లకే అన్నా ఓటు వేయలేదు. బిఆర్ఎస్ నాయకత్వం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రజలకు అమితంగా ఆకర్షించాయనేది విషదమవుతుందని పలువురు పేర్కొంటున్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రధానంగా చెప్పుకుంటున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఒక రైతు తమ పొలానికి నీరుపారించుకోవడానికి మూడు గంటల కరెంటు సరిపోతుందంటే, దానిని వక్రీకరించి 24గంటల కరెంటు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీని కించపరచాలని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ వర్తీయులు విమర్శిస్తున్నారు. 100 గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలి వానకు నేలరాలిందన్న సామెతలా బిఆర్ఎస్ పతనం కావడం పట్ల పరకాల కాంగ్రెస్ పార్టీ వర్గీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కారును ఆపేసిన హస్తం

**పరకాలలో కాంగ్రెస్ విజయం**

*పరకాల- ప్రభాతవార్త:*



పరకాల సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ 8 వేలకు పైగా మెజార్టీతో విజయ దుందుభి మోగించింది. 18 రౌండ్ల కౌంటింగ్‌లో ఉత్కంఠ భరితంగా సాగగా అనునిత్యం పార్టీ కార్యకర్తలు ఎదురుచూశారు. ప్రతి రౌండ్ కౌంటింగ్ పట్ల ఆయా పార్టీల వర్గాల్లో టెన్షన్ నెలకొంది. చివరి రౌండ్ వరకు ఉత్కంఠగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో 18 రౌండ్లలో ఆయా పార్టీల నాయకులు ఊహల్లో వివరించడం కనిపించింది.

**పరకాలలో కాంగ్రెస్ మాయ!**

పరకాల సెగ్మెంట్‌లో అనూహ్య రీతిలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి దీంతో పరకాల పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు విజయం పట్ల సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి పునాధి పొంగిన పరకాల తిరిగి పునర్వైభవం వచ్చిందని వారు సంబరాలు జరుపుకున్నారు.

# సర్పంచ్ నుండి రెండోసారి ఎమ్మెల్యేగా దొంతి ప్రస్థానం

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

యువజన నాయకుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన దొంతి మాధవరెడ్డి నాడు సర్పంచ్ స్థాయి నుండి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నారు. మండలంలోని అమీనా బాద్ గ్రామానికి చెందిన దొంతి మాధవరెడ్డి దొంతి కాంతమ్మ నర్సింహారెడ్డి దంపతులకు 1960 జులై 18న జన్మించాడు. స్థానికంగా విద్యాభ్యాసం చేస్తూనే రాజకీయాలపై ఆసక్తిని పెంచు కున్నారు. తొలుత 1981వ సంవత్స రంలో అమీనాబాద్ గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అలాగే 1988లో అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా గెలుపొందారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి దొంతి తెలుగుదేశం పార్టీలో చేరి 1995లో రెండోసారి అమీనాబాద్ సొసైటి చైర్మన్‌గా గెలుపొందగా 1998లో వరంగల్ డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నిక య్యారు. ఇదే క్రమంలో తిరిగి దొంతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం



13 సంవత్సరాల పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా వ్యవహ రించారు. కాగా 2014 అసెంబ్లీ ఎన్నికల్లో స్వాతంత్ర్య అభ్యర్థిగా భరిలో నిలిచి ఎమ్మెల్యేగా గెలుపొంది తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదే ఉత్సాహంతో కార్యకర్తలనే నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఏఐసిసి సభ్యుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. తిరిగి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి అధిక మెజా ర్టీతో గెలుపొంది నర్సంపేట చరిత్రలో రికార్డు సృష్టిం చారు. ఇలా దొంతి మాధవరెడ్డి రాజకీయ ప్రస్థానం కొనసా గుతుంది. దొంతికి భార్య శాలినిరెడ్డి కుమారుడు అభియుక్తరెడ్డి కూతురు అనన్య రెడ్డిలు ఉన్నారు.

# ఓటుతో బిఆర్ఎస్‌పై తిరగబడిన జనం

**అంచనాలకు మించి మెజార్టీ**
**పట్టలేని అనందం సంబరాలలో మునిగితేలిన కార్యకర్తలు**

*ప్రభాతవార్త్రప్రతినిది మహబూబాబాద్*



ప్రజలు వద్దు అనుకుంటే తమ తీర్పు ఎలాఇస్తారోఅనేది అదివారంనాటి ఫలాతాలు స్పష్టం చేశాయి. ఓటమిఅంటే తెలియని దిగ్గా జలను సైతం మట్టికరిపించారు.డోర్నకల్‌లో రెడ్యాను పాలకుర్తిలో ఎర్రబెల్లిదయాకర్ రావును ప్రజలు తమ ఓటుతో తిరస్కరించారు.డోర్నకల్ ఎమ్మెల్యేగా ఒక్కసారి తప్ప ఓటమి తెలియని రెడ్యానాయక్ బిఅర్ఎస్ నుండి పోటి చెయ్యగా కాంగ్రెస్ నుండి జాటోత్ రామచంద్రునాయక్ కాంగ్రెస్ నుండి పోటిచేశారు.రెడ్యాఓడిపోతాను అనే బావనలో లేడు కనీసం వెయ్యిఓట్లతోనైనా బైటపడుతాను అనుకున్నాడు కాని ప్రజల్లో అతనిపై ఉన్న అసంతృప్తి ఇదే సమయంలో కెసిఅర్‌పై ప్రజల్లో ఉన్న కోపం 10ఏండ్లు పాలించాడు ఇక చాలు మరొకరి అవకాశం ఇవ్వాలని ప్రజలు నిర్ణయించు కున్న విషయాన్ని పసిగట్టడంలో విఫలమైన బిఅర్ఎస్ బారి మూల్యం చెలిక్లంచుకుంది.ఓడిపోతే ఓడిపోవచ్చు కాని



ఇంత బారితేడాతో ప్రజలు తిరష్కరించడంను జీర్ణించు కోలేక పోతున్నారు.డోర్నకల్ నియోజక వర్గం లోని ఓట్లలెక్కింపు 19 రౌండ్లలో పూర్తి గాక కనీసం ఏఒక్క రౌండ్‌లో కూడా మెజార్టీరాలేదు. రెడ్యాకు 62వేల 456ఓట్లురాగ, జాటోత్ రామ చంద్రు నాయక్‌కు లక్షాఐదు వేల ఐదువందల ఎనబైఏడు ఓట్లురాగ మెజార్టీ 53వేల 131 వచ్చింది ఈ మెజార్టీతో బిఅర్ఎస్ శ్రేణులు సైతం కంగుతినంగా ఇంత మెజార్టీ రావడం కాంగ్రెస్ నేతలకు కూడా అశ్చర్యం వేసింది అంటే



ప్రజల్లో ఈ ప్రభుత్వం పైన అదే సమయంలో అభ్యర్దిపై ఉన్న కోపాన్ని ఓట్ల రూపంలో చూపించారు. ఇక బిజెపి అభ్యర్ది కి 1817 ఓట్లుమాత్రమే వచ్చాయి.పోస్టల్ బ్యాలెట్‌లో కూడా ఇదే వరవడి కనిపించింది. మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1044 ఇందులో కాంగ్రెస్ అభ్యర్దికి 714 ఓట్లురాగ బిఅర్ఎస్ అభ్యర్దికి 287 ఓట్లు, మిగిలినవి ఇతరఅభ్యర్దులకు వేశారు.ఇక మాను కోటలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది కాంగ్రెస్ అభ్యర్ది భూక్య మురళీ నాయక్‌కు 116644 ఓట్లురాగ బిఅర్ఎస్ అభ్యర్ది శంకర్‌నాయక్‌కు 66478 ఓట్లు వచ్చాయి దీంతో కాంగ్రెస్ అభ్యర్ది 50వేల 166ఓట్ల మెజార్టీతో గెలిచాడు. ఈ రెండు నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలవడంతో కార్యకర్తలు అబిమానులు సంబరాలలో మునిగితేలగా బిఅర్ఎస్‌లో నిస్తేజం కనిపించింది ఫలితాలు రాక ముందే మానుకోట బిఅర్ఎస్ అభ్యర్ది శంకర్‌నాయక్ మద్యలోనే లేచిపోగా నేతలుకూడా అదేదారిలోనే వెళ్లారు.

# జనగామలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా విజయం

**- కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరిపై 15783 ఓట్ల మెజార్టీ**

**- డిపాజిట్‌కూడా దక్కించుకోని బీజేపీ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ శాసనసభ ఎన్నికలు-2023 భాగంగా జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. జనగామ ప్రాంతానికి కొత్త ముఖపరిచయం అయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఆదరించారు. నియోజకవర్గంలో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో 20రౌండ్లకు గాను ప్రతీ రౌండ్‌లోను ముందంజలో ఉండగా చివరి 20రౌండ్‌లో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి 4359ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి 4794ఓట్లు వచ్చాయి. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో వెనుకంజలో నిలిచారు. ఏదేమైనా నియోజకవర్గ ప్రజలు పల్లా రాజేశ్వ ర్‌రెడ్డిని 15783ఓట్ల మెజార్టీతో గెలి పించారు. కాగా, నియోజకవర్గంలో మొత్తం పోలైన ఓట్లు 2,01,940ఓట్లు కాగా, అందులో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 98,557ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి 82,139 ఓట్లు వచ్చాయి. ఇక బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డి 7,595ఓట్లు రాగా, సీపీఎం అభ్యర్థి



కనకారెడ్డి 1761ఓట్లతో డిపాజిట్‌కూడా దక్కించు కోలేక పోయారు. ఈసందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ తాను ఇక్కడ గెలిచినందుకు సంతో షంగా ఉన్నా తమపార్టీ రాష్ట్రంలో ఓటమిపాలు కావడం బాధగా ఉందన్నారు. అయినా కూడా ప్రతిపక్షంలో ఉండి ప్రజలకోసం పనిచేస్తానని, తమపార్టీ వైఫల్యాలు కూడా సమీక్షించుకుంటామని ఆయన తెలిపారు.

**-జనగామ నియోజకవర్గానికి చెందిన ఓట్ల రౌండ్ల వివరాలు..:**

జనగామ నియోజకవర్గంలోని అభ్యర్థులు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ వారికి 20రౌండ్ల వారీగా లభించిన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి... మొదటి రౌండ్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి 5578ఓట్లతో ముంద ంజలో ఉండగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి 4274ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంత్‌రెడ్డికి 335ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి 1304ఓట్లతో ముందంజలో ఉన్నారు. 3వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు 5293ఓట్లు పోల్‌కాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి 4311ఓట్లు, బీజేపీ అభ్యర్థి 341ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా 982ఓట్లతో ముంద ంజలో ఉన్నారు. 4వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు 4967ఓట్లు పోల్‌కాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి 3907ఓట్లు, బీజేపీ అభ్యర్థి 291ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా 1060ఓట్లతో ముందంజలో ఉన్నారు. 5వ రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు 6079ఓట్లు పోల్‌కాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరికి 3770ఓట్లు, బీజేపీ అభ్యర్థి 296ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా 2309ఓట్ల మెజార్టీతో ముందంజలో ఉన్నారు. 20వ రౌండ్‌లో మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాకు 4359ఓట్లు పోల్‌కాగా, కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి 4794ఓట్లతో 435 ఓట్ల మెజార్టీని దక్కించు కోగా, బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మొత్తం 157836ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాగా, చివరి 20వ రౌండ్‌లోను, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఓట్లలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి 418ఓట్లతో వెనుకంజలో ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి 1053ఓట్లతో ముందంజలో ఉన్నారు. ఏదైమైనా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈరెండింటిలో మినహా మిగతా రౌండ్లలో దూసుక పోయి విజయం కైవసం చేసుకున్నారు.

# తూర్పు నియోజకవర్గం కొండా హస్తగతం

**ప్రజల ఆశీస్సులే కొండా సురేఖ విజయం**

**ప్రజాతీర్పుతో తెలంగాణకు విమోచనం**

**వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా కొండా సురేఖ**

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రగతి ప్రచారాలు తెలంగాణ సెంటిమెంట్, కేసిఆర్ అన్నపేరు కూడా ఈ ఎన్నికల్లో ప్రజల నిర్ణయాన్ని ఎమార్చ





లేకపోయినవి. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పే అంతి మంగా నిలుస్తుందని మరోమారు ప్రజలు నిరూ పించారు. ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ హస్తగతమైంది. తూర్పు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా సురేఖమ్మ తన బిజెపి ప్రత్యర్థి అయిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావుపై 15,043 మెజార్టీతో గెలుపొందారు. వరంగల్ తూర్పు నుంచి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ మూడో స్థానానికి పరిమితం అవడం ఇపుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. మీడియాతో కొండా సురేఖ మాట్లాడుతూ నిరంకుశ దోపిడి పాలనకు చరమ గీతం పాడిన ప్రజలు వారు ఇచ్చిన తీర్పుతో నేడు అసలైన తెలంగాణను విమోచనం కలిగిందన్నారు. ఈ విజయం పూర్తిగా ప్రజలు స్వచ్ఛందంగా అందించిన విజయమని, తెలంగాణ కోసం బలి దానమైన విద్యార్థులకు, అమర వీరులకు ఈ విజయాన్ని పూర్తిగా అంకితం చేస్తున్నామని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమరుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటుందని అన్నా రు. అంతేకాకుండా ప్రభుత్వం ఏర్పాడ్డాక అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అలాగే ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫేస్టోలో ఉన్న అంశాలను అతి త్వరలో అమలు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకుంటుందని తెలిపారు.

**ఈ విజయం ప్రజలది : మీడియాతో కూతురు కొండా సుష్మిత పటేల్**

అనంతరం కొండా సురేఖ, మురళీధర్‌రావు కూతురు కొండా సుష్మిత పటేల్ మీడియాతో మాట్లాడుతూ ప్రజా తీర్పును మేము గౌరవిస్తున్నామని, ఈ విజయం పూర్తిగా ప్రజలదని అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమ్మకు బి.ఫామ్ ఇచ్చినపుడే కొండా సురేఖను గెలిపించుకుని మీ ముందుకు తీసుకు వస్తాననే మాట ఇచ్చానని, తూర్పు ప్రజల ఆశీస్సులతో ఇచ్చిన మాట నెరవేరిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. సురేఖమ్మ విజయానికి అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, కొండా అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తూర్పులో కాంగ్రెస్ నాయకులు సంబరాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని కొండా సురేఖమ్మ 15,043 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా 22వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సయ్యద్ వసీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు కొండా అభిమానులు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో స్వీట్లు పంపిణీ చేసి పెద్దఎత్తున





బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## వరంగల్ వార్త

# మార్పును కోరుకున్న వరంగల్ పశ్చిమ ఓటర్లు

**-బిటలు వారిన కంచుకోట**

**-కాంగ్రెస్ విజయంతో కార్యకర్తలు నూతన ఉత్సాహం**

*ప్రభాతవార్త- సుబేదారి:*



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాయిని రాజేందర్‌రెడ్డికి పశ్చిమ ఓటర్లు పట్టం కట్టారు. ఈ విసయంతో చాలా సంవత్స రాలుగా పాగా వేసిన టిఆర్ఎస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలినట్టు అయింది. ఈ విజ యానికి సహక రించిన ఓటర్లకు పార్టీ శ్రేణులకు రాజేం దర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాంబులను పేతుస్తు మిఠాయిలు పంచుకుంటూ రంగులు చల్లు కుంటూ నృత్యలతో విజయోత్సవ సంబ రాలు ఘనంగా నిర్వహించారు.

# సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో సహకరించిన వారికి ధన్యవాదాలు

*పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :*



పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, గెలుపు ఓటములు సహజమని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయా కర్‌రావు అన్నారు. ప్రజా అవసరాలు తీర్చి ప్రజల గుండెల్లో నిలవడం ముఖ్యమని, ప్రత్యేకంగా తనను మూడుసార్లు గెలిపించిన పాలకుర్తి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈసంరద్భంగా ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి తనకోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలకు అభిమానులకు, ఉమ్మడి జిల్లా ప్రజలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతాం

**- ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

కాంగ్రెస్ గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని ఆరు గ్యారంటీల అమలుకు కృషి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. హనుమ కొండ హంటర్‌రోడ్డులో పార్టీ కార్యాల యంలో సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణి చేశారు. జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణలో కేసిఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడారని ప్రజావ్యతిరేక బిఆర్ఎస్‌కు గట్టి బుద్ధిచెప్పి, కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే తమకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు కానుకగా అందించారని జంగా రాఘవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లోనే అమల్లోకి తీసుకొస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా రాత్రింబవళ్లు కష్టపడ్డారని, వారందరినీ పార్టీ కాపాడు కుంటు ందని భరోసా ఇచ్చారు.



# ఆరు గ్యారంటీలే పార్టీని అధికారంలోకి తెచ్చాయి

**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్, వంచ వెంకట్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో ప్రభుత్వానికి సరిపడా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలువడంపై మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చుతూ రేవంత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలతో కేసీఆర్‌ను గద్దెదించారన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఓటమి బాధాకరమని, డబ్బుసంచులతో పల్లా గెలిచాడని, కానీ నైతిక విజయం కొమ్మూరిదేనని అన్నారు. అనంతరం



పేద ప్రజల ప్రభుత్వం వచ్చిందని స్వీట్లు పంచిపెడుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నిడికొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి, కోడూరి మహాత్మాచారి, మోహన్‌రెడ్డి, అఖిల్, ఎల్లయ్య, యూసుఫ్, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బీఆర్ఎస్‌పార్టీ ఆత్మీయ విజయం

**చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :** నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుసందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి పాదాభివందనం చేస్తున్నట్లు కడియం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఓట్లు వేసిన ప్రజలకు, తన గెలుపుకోసం అహర్నిశలు కృషిచేసిన పార్టీ కుటుంబ సభ్యులకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక పవనాలు



వీస్తున్నా నాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలు మరొకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని, జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. పార్టీ అధికారంలోకి రాలేదని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఆరునెలల్లో కానీ, సంవత్సరంలోకానీ రెండు సంవత్సరాలలో కానీ మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, ముఖ్యమంత్రిగా కేసీఆర్ వస్తారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు మార్పును కోరుకున్నారని, ప్రజా తీర్పును గౌరవిద్దాం.. తప్పకుండా పటిష్టమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులకు ఎక్కడా భంగం కలిగినా నియోజకవర్గ ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు ఎదురైనా కడియం శ్రీహరి గొంతు ముందుగా లేస్తుందన్నారు. కార్యకర్తలందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నా శక్తి మేరకు నాకున్న వనరుల మేరకు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్‌చారి వర్ధంతి



**పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :** పాలకుర్తి మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో బీసీలకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందనే ఆశాభావంతో ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంత్‌చారి ఆత్మ క్షోభిస్తుందని, విశ్వ బ్రాహ్మణుల కుటుంబాలకు ఎటువంటి లబ్ధి ఇంతవరకు ఈ ప్రభుత్వంలోజరగలేదని, ఇప్పుడు గెలిచిన ప్రభుత్వమైనా తమ కుటుంబాలను గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల కోశాధికారి కాసోజు సమ్మయ్యచారి, మండల సహాయ కార్యదర్శి కడార్ల భానుచందర్, పట్టణ అధ్యక్షుడు గాంధారి సంపత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో కూనంనేని గెలుపుపట్ల సీపీఐ సంబురాలు

**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :** సాధారణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థి జలగం వెంకట్రావుపై సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరవును ప్రజలు 23వేల మెజార్టీతో గెలిపించిన సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అండర్పాస్ వద్ద సీపీఐ మండలపార్టీ కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 30న జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలు నిజమైన



ప్రజాస్వామ్యానికి సూచికగా నిలుస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా సాంబశివరావు గెలుపుపట్ల ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీనాయకులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, పండుగ మల్లేశం, బాల్నె ఉదయ్, తోడి శ్రీనివాస్, తోడి రేణుబాబు, జనిగల అంజయ్య, పండుగ మల్లేశం, సురుగు రమేష్, బిర్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## ఎమ్మెల్యేగా పల్లా గెలుపు అభినందనీయం



**బచ్చన్నపేట, డిసెంబరు3 ప్రభాతవార్త :** జనగామ ఎమ్మెల్యేగా పల్లారాజేశ్వర్‌రెడ్డి గెలుపు అభినందనీయమని నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని బీఆర్ఎస్‌నాయకులు వడ్డెపల్లి మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్, అజీమ్ ఆధ్వరయంలో మండలకేంద్రంలో పల్లా ఘనవిజయంపై బాణసంచా కాలుస్తూ ర్యాలీ, విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం పనిచేసే వారిని ఈ ప్రాంత ప్రజలు ఎన్నుకోవడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు



**రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు రావడం, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మండలకేంద్రంలోని అండర్‌పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి డీజే చప్పుళ్ల మధ్య సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## పల్లా గెలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు

**తరిగొప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘనవిజయం సాధించినందుకు గాను తరిగొప్పుల మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు ఆదివారం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్, చిలువేరు లింగం, చెన్నూరి సంజీవ, అంకం రాజారాం, సుంకరి రాజయ్య, వెంకటేష్,జైపాల్, రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామగుండం కింగ్ మక్కాన్‌సింగ్

- సుదీర్ఘకాలం తరువాత ఎగిరిన కాంగ్రెస్ జెండా
- మొత్తం 2,21,232 ఓట్లు, ఇందులో పోలైనవి 1,52,988 ఓట్లు
- కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు 92,227 ఓట్లు
- బిఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 35,433 ఓట్లు
- బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12966 ఓట్లు
- స్వతంత్ర అభ్యర్థి సొమారపు సత్యనారాయణకు 4048 ఓట్లు
- కాంగ్రెస్‌కు మెజారిటీ 56,794 ఓట్లు
- మూడంకెల సంఖ్యను దాటని 19 మంది అభ్యర్థులు
- నోటాకు నాలుగు డిజిట్లు
- అమితానందంలో కాంగ్రెస్ శ్రేణులు
- ప్రజలకు అభివాదం తెలిపిన రామగుండం నూతన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కరీంనగర్ ఉమ్మడి జిల్లా రామగుండం నియోజక వర్గంలో సుదీర్ఘ కాలం దాదాపు మూడున్నర దశబ్దాల అనంతరం రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధించి పతాకాన్ని ఎగురవేసింది. ఈ ఎన్నికల్లో ఊహించిన విధంగానే కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. అయితే బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఊహకు అందని విధంగా 35433 ఓట్లకే పరిమితం కావడం ఆశ్చర్యానికి గురి చేసింది. కాగా రామగుండం-మేడారం నియోజక వర్గం చరిత్రలో తొలిసారి రికార్డు స్థాయిలో రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ 56,794 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 6084 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1513 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 392 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 151 ఓట్లు, రెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5591 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1763 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 749 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 167 ఓట్లు, మూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అబ్యర్థికి 5772 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1430 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 954 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 138 ఓట్లు, నాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5004 ఓట్లు, బిఆర్‌ఎస అభ్యర్థికి 1830 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1320 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 187 ఓట్లు, ఐదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4667 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 2127 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 868 ఓట్లు, స్వతంత్ర అబ్యర్థికి 279 ఓట్లు ఆరవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3960 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1277 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 405 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 131 ఓట్లు, ఏడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5556 ఓట్లు, బిఆర్‌ఎస్ అబ్యర్థికి 2318 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 392 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 151 ఓట్లు ఎనిమిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4916 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 2342 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 753 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 278 ఓట్లు, తొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4674 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1983 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 820 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 290 ఓట్లు, పదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 494 ఓట్లు, బిఆర్‌ఎస అభ్యర్థికి 2004 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 582 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 222 ఓట్లు, పదకొండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4733 ఓట్లు, బిఆర్‌ఎస్ అబ్యర్థికి 2053 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 579 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 254 ఓట్లు, పన్నెండవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4901 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 2258 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 402 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 165 ఓట్లు, పదమూడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4640 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 2212 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 571 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 150 ఓట్లు, పదునాల్గవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4091 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1983 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 380 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 141 ఓట్లు, పదిహేనవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 4262 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1586 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 520 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 101 ఓట్లు, పదహారవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 3328 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1478 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 608 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 230 ఓట్లు, పదిహేడవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5377 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1701 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 539 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 412 ఓట్లు, పదునెనిమిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 5488 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 1993 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1005 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 230 ఓట్లు,పంతొమ్మిదవ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి 2818 ఓట్లు, బిఆర్‌ఎస్ అభ్యర్థికి 950 ఓట్లు, బిజెపి అభ్యర్థికి 547 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థికి 159 ఓట్లు వచ్చాయి. అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధిక్యత ప్రదర్శించారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా మాతంగి నర్సయ్య విజయం సాధించారు. ఆ తరువాత ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలవుతూనేఉంది. 34 సంవత్సరాల కాలంలో 7 పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవుతుంది. అయితే ఈ సారి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కృషి వల్ల రాష్ట్రంలో ప్రభుత్వంపై వచ్చిన ప్రజా వ్యతిరేక పవనాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సొమ్ము చేసుకున్నారు. రామగుండంలో సాధించిన ఈ విజయం రాష్ట్ర స్థాయిలో కూడా అత్యధిక మెజారిటీగా కావడం విశేషం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఉద్ధండులైన కోమట్‌రెడ్డి వెంకట్ రెడ్డి 54వేలకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 52వేల మెజారిటీలు సాధించగా, రామగుండం నుంచి రాజ్‌ఠాకూర్ 56,794 ఓట్ల ఆధిక్యంతో ఈ సారి జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు సృష్టించారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఈ విజయం అమితానందంతో వెల్లివిరుస్తున్నారు. పట్టణమంతా కాంగ్రెస్ వాదులు కండువాలు, జెండాలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీలు, గుంపులు గుంపులుగా తిరుగుతూ కాంగ్రెస్ జిందాబాద్, జై కాంగ్రెస్ నినాదాలతో ఊరంతా దద్ధరిల్లేలా ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో కాంగ్రెస్ అభిమానులు ఫలితాలు వెలువడుతున్న సమయం నుంచే టపాసులు కాలుస్తూ జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. కాగా రామగిరి మండలంలోని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు అయిన తరువాత స్థానిక కాంగ్రెస్ అభ్యర్థిని కలవడానికి, అభినందనలు తెలపడానికి వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. దాదాపు 18 కిలోమీటర్ల దూరం ఉన్న జెఎన్‌టియు కళాశాల వరకు అభిమానులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఆయనతో ప్రదర్శనగా వస్తూ యైటింక్లయిన్‌కాలనీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. అందరికీ అభివాదాలు చేస్తూ యైటింక్లయిన్‌కాలనీ నుంచి గోదావరిఖనికి వస్తుండగా, మార్గం మధ్యలో ప్రతి కార్నర్‌లో ఆయనకు స్వాగతం పలుకుతున్నారు. 5వ ఇంక్లయిన్ చౌరస్తా, తిలక్ నగర్, విఠల్‌నగర్‌తోపాటు గోదావరిఖని ప్రధాన చౌరస్తాకు సాయంత్రం 7గంటల వరకు చేరుకున్నారు. ఆయన నివాసానికి పోయే సరికి రాత్రయ్యింది. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగావచ్చిందనే సంతోషంతోపాటు రామగుండం అభ్యర్థి కూడా అత్యధిక మెజారిటీ సాధించడంతో కాంగ్రెస్ వర్గీయుల్లో మరింత ఆనందం పొంగిపొర్లుతున్నాయి. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్పొరేటర్లు, ఫ్లోర్ లీడర్, ఐఎన్‌టియుసి నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి నాయకులు, మహిళ కాంగ్రెస్‌కు సంబంధించిన నాయకులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు, సిఐ 2 ప్రసాద్ రావు నేతృత్వంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతం వాతావరణంలో జరిగింది.





## నర్సాపూర్ ఉప సర్పంచ్ మృతి

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నర్సాపూర్ ఉపసర్పంచి వర్మిని కిష్టయ్య 60 ఆదివారం మృతి చెందాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంపై గ్రామంలో విషాదచాయులు అలుముకున్నాయి. ఉపసర్పంచ్ మృతి పై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఘన స్వాగతం



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు యైటింక్ల యిన్‌కాలనీలో ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీని తీశారు. సెంటినరీకాలనీ నుంచి గోదావరిఖనికి వెళ్తూ కాలనీ, అల్లూరు రోడ్డు నుంచి పోతనకాలనీ చౌరస్తా వరకు ఈ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్ శంకర్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, ఊదరి నరేష్, పూజారి రాకేష్, కిషన్ నాయక్, వికాస్ రెడ్డి, వీరారెడ్డి, గడ్డం తిరుపతి, మారం కుమార్, అవినాష్, సారయ్య నాయక్, అనుము రాములు, సరోత్తం రెడ్డి, సంపత్, పూర్ణ చందర్, రమేష్, సురేందర్, వెంకటేష్, సునీత, అనిత ఉన్నారు.

## విజయ రమణా రావు గెలుపుపై కాంగ్రెస్ సంబురాలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు 50వేల పైచిలుకు మెజారిటీతో గెలుపొందడంతో పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సుల్తానాబాద్ మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, బాణా సంచా పేల్చారు. గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించి, బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తునకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విజయ రమణా రావు, అభిమానులు తదితరులున్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు



జూలపల్లి,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ గెలుపు సంబరాలు,ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పెద్దపల్లి శాసనసభ్యుడిగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీతో గెలవడంపై జూలపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంబరాలు చేసుకొని బాణాసంచా కాల్చి,అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పది సంవత్సరాలుగా విజయరమణారావు గెలుపు కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు గెలుపుపై ఆనందం వ్యక్తం చేశారు.కొమురయ్య, మానుబండ్ల శ్రీనివాస్,పోరండ్ల స్వామి,కళ్లెం కృష్ణారెడ్డి,ఎండి ఫకీరుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి హస్తగతం



**కాంగ్రెస్ పార్టీకి 52699 మెజార్టీ**

**హస్తం గాలికి కారు బేజారు**

**కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు**

**ఎంఎల్ఎగా గండ్ర సత్యనారాయణరావు ఎన్నిక**

భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గం హస్తగతం అయింది. బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిపై 50 వేల పై చిలుకు ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందారు. పోలైన ఓట్లు 225784 కాగా అందులో కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 122266 ఓట్లు పోలవగా, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 70176 ఓట్లు పోలయ్యాయి. మూడవ స్థానంలో బీజేపి అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి 14731 ఓట్లు పోలవగా, ఇండిపెండెంట్ ఇతరులు 20 మంది అభ్యర్థులు తమ డిపాజిట్‌లు కోల్పోయారు. బిఆర్ఎస్ అభ్యర్థి కన్నా కాంగ్రెస్ అభ్యర్థికి 52699 ఓట్లు అధిక్యతను చాటారు. కాంగ్రెస్ పార్టీకి సీపీఐ, తెలంగాణ జనసమితి, వైఎస్సార్ తెలంగాణ పార్టీ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదపడింది. రెండు సార్లు అసెంబ్లీకి పోటీ చేసి ఓడి పోయిన గండ్ర సత్యనారాయణరావుకు భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు సానుభూతిని వ్యక్తపరుస్తూ మూడవ సారి అసెంబ్లీకి పంపటం కోసం తమ ఓటు వేసి గెలిపించారు. గెలుపొందిన గండ్ర సత్యనారాయణ రావుకు రిటర్నింగ్ అధికారి రమాదేవి గెలుపొందినట్లు పత్రంను అందజేశారు.

### రౌండ్ రౌండ్‌లో పెరిగిన ఆధిక్యత

భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో శాయంపేట, రేగొండ, గోరికొత్తపల్లి, భూపాలపల్లి, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలో ఎన్నికల అధికారులు 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా గత నెల 30న ఓటింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ జిల్లా కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి చేపట్టగా, తొలుత పోస్టల్ బ్యాలెట్ పత్రాలను కట్టలుగా కట్టిన అనంతరం వీవీ ప్యాట్‌లను ఓపెన్ చేశారు. నియోజక వర్గ పరిధిలో 23 రౌండ్ల లెక్కింపును అధికారులు, సిబ్బంది చేపట్టారు. మొదటి రౌండ్ నుండి 23 రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కన్నా ఆదిక్యతను చాటారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1215 మంది తమ ఓట్లు హక్కును వినియోగించుకోగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు 850, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 241, బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డికి 121 ఓట్లు పోలయ్యాయి. కౌంటింగ్ కేంద్రంకు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఓటింగ్ తీరునూ చూసి కౌటింగ్ మధ్య నుండి వెళ్లిపోవటం జరిగింది.

### హస్తం గాలికి కారు బేజారు

భూపాలపల్లి నియోజక వర్గంలో హస్తం గాలికి కారు బేజారయింది. 23 రౌండ్ల లెక్కింపు జరుగగా ఆది నుండి కాంగ్రెస్ అభ్యర్థి తన ఆదిక్యతను ప్రదర్శించారు. సీఎం కేసిఆర్ విడుదల చేసిన మానిఫెస్టో తెలంగాణ ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన గ్యారంటీ కార్డుకు పట్టం కట్టారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, యువ వికాసం, రైతు భరోసా, ఇండిరమ్మ ఇండ్లు, చేయూత పథకంకు నియోజక వర్గ ప్రజలు ఆకర్షితులై తమ ఓటును హస్తం గుర్తుకు ఓసి 10 ఏండ్ల కేసిఆర్ పాలనకు చరమగీతం పాడారు. అంతే కాకుండా రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల కల్పన, అమరుల తల్లిదండ్రులకు రూ. 25 వేల పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 18 ఏళ్ల పైడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగులకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి, అంబేద్కర్ అభయ హస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షలు, ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతంకు పెంపుతో పాటు ఎస్సీ వర్గీకరణ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వద్దకు తీసుకుపోవటం వారి గెలుపుకు సహకారం అందించాయి. బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏళ్ల నుండి చేసిన అభివృద్ధి, అధికారంలోకి వస్తే చేసే పథకాలను ప్రజలు తిరస్కరించారు. అదే విధంగా బీజేపి పార్టీ అభ్యర్థి ఎటువంటి పోటీ ఇవ్వలేక పోయారు. ఎన్నికల ప్రక్రియ నాటి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు తమదైన శైలిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ రాంనర్సింహారెడ్డి, గాదర్ల అశోక్ తదితరులు, జిల్లా కాంగ్రెస్ నాయకుల సహకారంతో భూపాలపల్లి పట్టణంతో పాటు ఇతర మండలాల్లో మిత్ర పార్టీలతో కలిసి ప్రచారం చేయటం జరిగింది. బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించటం కోసం సీఎం కేసిఆర్ సైతం ఎన్నికల ప్రచార సభ నిర్వహించినప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఆపలేకపోయారు.

| రౌండ్ | కాంగ్రెస్ అభ్యర్థికి పడిన ఓట్లు | బిఆర్ఎస్ అభ్యర్థికి వచ్చిన ఓట్లు | బీజేపి అభ్యర్థికి పడిన ఓట్లు |
|---|---|---|---|
| 1, | 4985 | 2970 | 423 |
| 2, | 5098 | 2816 | 623 |
| 3, | 4988 | 2774 | 680 |
| 4, | 5932 | 3158 | 527 |
| 5, | 4853 | 3166 | 260 |
| 6, | 6292 | 3598 | 419 |
| 7, | 4575 | 3129 | 491 |
| 8, | 5273 | 2868 | 479 |
| 9, | 5814 | 3560 | 432 |
| 10, | 6443 | 2863 | 403 |
| 11, | 6438 | 3095 | 333 |
| 12, | 5194 | 3516 | 681 |
| 13, | 4974 | 2992 | 891 |
| 14, | 5130 | 3097 | 734 |
| 15, | 5566 | 3476 | 756 |
| 16, | 6399 | 3243 | 886 |
| 17, | 4683 | 3143 | 989 |
| 18, | 5102 | 3599 | 1059 |
| 19, | 5553 | 2891 | 908 |
| 20, | 5183 | 2613 | 536 |
| 21, | 4652 | 2717 | 656 |
| 22, | 5524 | 2921 | 751 |
| 23, | 3615 | 1971 | 688 |
| | 122231 | 70256 | 14731 |

### కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

భూపాలపల్లి నియోజక వర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేయనుండటంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబరాలు నింపింది. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంతో పాటు ఇతర మండలాలు, భూపాలపల్లి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. సింగరేణి గనుల వద్ద ఐఎన్‌టియుసి, ఏఐటియుసి ఆద్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. నియోజక వర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల ఆయా మండల కేంద్రాల్లో సంబరాలను జరుపుకున్నారు.

## గనుల వద్ద నేడు సంబరాలు



భూపాలపల్లి, డిసెంబర్03, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అత్యధిక మెజార్టీతో గెలుపొందుటకు సహకరించిన సింగరేణి కార్మికులకు ధన్యవాదములు తెలపటం కోసం ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ప్రకటించారు. గండ్ర సత్యనారాయణరావు అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుబి మోగించిన క్రమంలో సోమవారం కేటికే 1,5,6,8 గనులతో పాటు ఓసీపీలలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ సంబరాలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం శ్రమించిన ఐఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలకు భూపాలపల్లి బ్రాంచీ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. విజయం సాధించిన గండ్ర సత్యనారాయణరావుకు బ్రాంచి కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

## సత్తన్న గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

-బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ నాయకులు...



టేకుమట్ల డిసెంబర్ 03, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలలో భూపాలపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు గెలుపొందడంతో టేకుమట్ల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచ కాల్చారు. ఈ సందర్భంగా టేకుమట్ల చౌరస్తా నుండి రామకృష్ణాపూర్ (టి) గ్రామం వరకు కా ంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు కేరింతలతో ఆనందోత్సాహాలతో కా ంగ్రెస్ పార్టీ నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నునేటి రమేష్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్, మచ్చ ప్రభాకర్, దాసరి కుమారస్వామి, దాసరి సంపత్, జంగ మధుకర్, కొయ్యల చిరంజీవి, పెరుమాండ్ల క్రాంతి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కొల్గూరి అనిల్, తిప్పనవేని బాలయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సంబురాలు



చిల్పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లితోపాటు మండలం పరిధి గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీ రావడంతో కాంగ్రెస్ నాయకులు ఆదివారం సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పోవేణి నరేష్, మోతె వెంకటేశ్, నీల కరుణాకర్, వెంకటేశ్, గుగ్రపు రాజు, మండల బీసీసెల్ అధ్యక్షులు కె.బాలరాజు, నరేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోర్నకల్ కాంగ్రెస్ కంచుకోట

**మరిపెడ,డిసెంబర్3,ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్‌లు అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలో స్థానిక శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్‌కు 62169 ఓట్లు రాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్‌కు 114873ఓట్లు రాగ 52704ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ విజయం సాదించాడు. దీంతో పార్టీశ్రేణులు మున్సిపాలిటి కేద్రంలో బాణా సంచాపేలుస్తూ డప్పుచప్పుళ్ల మద్య సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిపెట్టకపోవడంతో కాంగ్రెస్‌పార్టీ నాయకుడైన రామచంద్రునాయక్ అభివృద్ధి చేస్తాడనే నమ్మకంతో అధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబరీష, కాలం రవీందర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ఉప్పలయ్యా, అజీజ్, ఎల్లయ్యా, శన్వాజ్‌పాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన రాము



**మహబూబాబాద్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువడంతో కాంగ్రెస్‌పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత పదేండ్లలో బిఆర్ఎస్ చేసిన అవినీతిని ప్రజలు తిప్పికొట్టారన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెయ్యని దందాలు అంటూ ఏమి లేవని అనేక అక్రమాలకు పాల్పడ్డారని వాటన్నింటిని గమనించిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజలకు మంచిరోజులు వచ్చాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ డబ్బు, మద్యంతో ప్రజలను కోనాలని చూసినా ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టం కట్టారన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటిలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.

# లక్షదీపోత్సవంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ నాయకురాలు

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో పారిజాతం రాజేశ్వం రావు సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు, ఎమ్మెల్యే సొదరి లకావత్ పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఆమె వెంట మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపుపై కురవిలో సంబరాలు

**కురవి,డిసెంబర్3,ప్రభాతవార్త**

డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్, సిపిఐ శ్రేణులు సంబరాలు నిర్వహించుకు న్నారు. మండలపార్టీ అధ్యక్షుడు నారాయణ రవీంద్రకుమార్, సిపిఐ నాయకులు నల్లు సుధాకర్‌రెడ్డి ఆదేవిధంగా మండల నాయకులు కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గెలుపుకు సహకరించిన ఓటర్లందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంబరాల్లో వీరభద్రం, మోహన్‌రావు, చిన్నం గణేష్, ఆనందం, వీరభద్రం, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబరానంటిన కాంగ్రెస్ సంబరాలు

**గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టి అనుకున్న విధంగా స్థానాలు గెలుచుకోవడమే కాక ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రేస్‌పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపొందిన సందర్భంగా మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణ, గుండా వెంకటరెడ్డి ఆద్వర్యంలో రంగులు చల్లుకొని, బాణాసంచా కాల్చి, సీట్లుపంచి పాటలతో డాన్సులు చేసి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నవంబర్30న జరిగిన అసెంబ్లి ఎన్నికలలో రాష్ట్రంలో దొరల, నియంత కుటుంబపాలనకు రాష్ట్రప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కోరంకనకయ్యను అత్యధిక మెజార్టితో గెలిపించారని, కాంగ్రేస్‌పార్టి ప్రకటించిన మెనిపెస్టో గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా ప్రవేశపెట్టి ప్రజలకిచ్చి మాటను నిలుపుకుంటు అభివృద్ధి కృషి చేస్తుందన్నారు. ప్రజాపరిపాలన కోసం ప్రజలు సరియైన తీర్పు ఇచ్చారని ఇది రాష్ట్రప్రజల విజయమని కొనియాడారు. పార్టిలో నాయకులు, కార్యకర్తలు సమిష్టగా కష్టపడి విజయానికి కృషి చేశారని, నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ గెలుపుతో సిపిఐ సంబరాలు



**మహబూబాబాద్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మహబూబాబాద్ నియోజకవర్గంలో సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ భారీ విజయం సాదించడంతో ఆదివారం సిపిఐ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతంమొదించేందుకే కాంగ్రెస్‌తో కలిశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు బిఆర్ఎస్ అభ్యర్థులకు గుణపాఠం లాంటిదన్నారు. ప్రజాతీర్పును ఎవరైనా అంగికరించాల్సిందేనని అన్నారు. ఈ సంబరాల్లో సిపిఐ నాయకులు విజయ్‌సారధి, అజయ్‌సారధి, చిందిరాల జ్ఞానేశ్వర్, వెంకన్న, నవీన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురళినాయక్ గెలుపుతో గ్రామాల్లో సంబరాలు

### -ఆనందోత్సవాల్లో గ్రామాలు

**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్3,ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల్లో డాక్టర్ మురళినాయక్ సమీప ప్రత్యర్ధిపై 50171ఓట్ల మెజార్టీతో గెలువడంతో గ్రామాల్లో ఉన్న యువకులు, నాయకులు, కార్యకర్తలు ఆదివారం విజయోత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ గెలుపు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పూజలు నిర్వహిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి



**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్3,ప్రభాతవార్త**

సీతారాముల రామాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రజలు అందరు బాగుండాలనే ఉద్దేశ్యంతో ఆయురారోగ్యాలతో ఉండాలనే సదుద్దేశ్యంతో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళినాయక్ గెలిచిన సందర్భంగా కూడా పూజలు నిర్వహించారు. దైవభక్తితో విజయం సాదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని తీర్ధప్రసాదాలు తీసుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుపై సంబురాలు

**నెల్లికుదురు,డిసెంబర్ 2, ప్రభాతవార్త**

మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి బానోతు శంకర్‌నాయక్‌పై బారీ మెజారిటీతో గెలువడంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంపై మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,బాణాసంచా కాల్చి ఆదివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్లో సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,శ్రీపాల్‌రెడ్డి,నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, కుమ్మరికుంట్ల మౌనేందర్,పులి వెంకన్న,సలుగు హన్మంతు, వెన్నం క్రాంతి కుమార్,మద్ది రాజేష్,వరిపెల్లి ఉప్పలయ్య,గొట్టిముక్కుల నరేందర్, వెంకట్‌రెడ్డి, సలుగు పూర్ణచందర్,పులి శ్రీనివాస్,బత్తిని





మల్లయ్య, బరిగెల సమ్మయ్య,పులి నర్సయ్య, అజ్గరలీ,ఎచ్ రంగస్వామి,ఆకుల కోంరెల్లీ, నర్సయ్య, జంపయ్య,వీరగాని వెంకటేశ్వర్లు, మద్దెల దేవేందర్,శేరు రాజు,అమీర్‌ఖాన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో..**

ఇనుగుర్తి ః మహబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ మురళినాయక్ గెలుపొందటంపై మండల కేంద్రంతోపాటు మండలంలోని చెట్లముప్పారం, చిన్ననాగారం, కోమటిపెల్లి, అయ్యగారి పెల్లి గ్రామాల్లో పార్టీ శ్రేనులు మిఠాయిలు పంచుకుని బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్ర మాల్లో పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఘన విజయం

- 5వ సారి అక్కున చేర్చుకున్న మంథని ప్రజలు
- 30,475 ఓట్ల భారీ విజయం
- మంథనిలో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**మంథని - ప్రభాతవార్త:**



మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి ఘనవిజయం సాధించారు. ఆదివారం మంథనిన జెఎన్‌టియులో జరిగిన ఓట్ల లెక్కింపులో భాగంగా కాం గ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుపైన 30,475ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఉదయం 8గంటల నుండి ప్రారంభిమైన ఓట్ల లెక్కింపులో 21 రౌండ్ల లెక్కింపు జరుగగా మొత్తం అన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించారు. బిఆర్ఎస్ అభ్యర్ధి పుట్ట మధు ఒక్క రౌండ్‌లో కూడ ఆధిక్యాన్ని సాధించలేకపోయారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌లో 579ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు 267ఓట్లు వచ్చాయి. ఎన్నికల రిటర్నింగ్ అదికారి హనుమ నాయక్ ఆధ్వ ర్యంలో గట్టి పోలీసు బందో బస్తు నడుమ ఎన్ని కల ఓట్ల లెక్కింపు ప్రక్రియను కొనసాగించారు. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఘన విజయం సాధించిన శ్రీధర్‌బాబు మంథని ఎమ్మెల్యేగా 5వ సారి విజయం సాధించారు. జెఎన్‌టియులో జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైన మెజార్టీ సాధించి విజయం అందుకున్న అనంతరం శ్రీధర్‌బాబు మంథనిలోని తన నివాసం నుండి భారీ ర్యాలీలో బయలు దేరి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి, మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పి ంచి జెఎన్‌టియు కళాశాలకు చేరుకుని విజయ పత్రం అందుకున్నారు. విజయపత్రం అందుకున్న సందర్భంలో ఆయన వెంట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, భూపాలపల్లి డిసిసి అద ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కాం గ్రెస్ నాయకులు శశిభూ షణ్‌కాచే, మం డల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు .



**మంథనిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు...**

అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు రౌండ్ రౌండ్‌కు అధిక్యం పెరగటంతో మంథని పట్టణంలో కాంగ్రెస్ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. డిజె సౌండ్లతో ప్రచార రథాల పాటలతో హోరెత్తించారు. శ్రీధర్‌బాబు కాబోయే సిఎం అంటూ నినాదాలు చేస్తూ నృత్యాలు చేశారు. ముందు జాగ్రత్తగా ఏలాంటి సంఘటనలు జరుగకుండా మంథని ఎస్సై కిరణ్, సిఐ సతీష్ గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

# గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీ సంబురాలు

**చందుర్తి, ప్రభాతవార్త.**

వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల చందుర్తి మండలంలోని గ్రామ గ్రామన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం సంబురాలు జరిపారు. బిసి నాయకుడు ఆది శ్రీనివాస్ విజయం సాధించడంతో కార్యకర్తల ఉత్సాహానికి అంతులేకుండా పోయింది. 10 సంవత్సరాలు అధికారాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంతో టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల



అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ముస్కు పద్మ, నాయకులు మల్లారెడ్డి, లింగంపల్లి బాబు, కటకం రాజేష్, మస్కట్ రాజయ్య, ఎనగంటి శంకర్, నేతికుంట జలపతి, ధర్మపురి శ్రీనివాస్, సంతపురి బాలు, మ్యాకల గణేష్, శ్రీనివాస్ రెడ్డి, రంజిత్, కనకరాజుతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మంథనిలో ఉప్పొంగిన కాంగ్రెస్ సునామి

**- రౌండ్ రౌండ్‌కు ఆధిక్యంలోకి దూసుకెళ్లిన కాంగ్రెస్**

**మంథని - ప్రభాతవార్త**



అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఆదివారం మంథని జెఎన్‌టియులో నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు ఓట్ల వరద సునామిలా మారాయి. పోస్టల్ బ్యాలెట్‌నుండి మొదలకు కొని మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆధిక్యం పెరుగుతూ పోయింది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు రౌండ్ల వారిగా వచ్చిన ఓట్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

| | కాంగ్రెస్ | బిఆర్ఎస్ |
|---|---|---|
| ఒకటవ రౌండ్ | 3,988 | 3,189 |
| రెండవ రౌండ్ | 4,216 | 2,742 |
| మూడవ రౌండ్ | 4,818 | 3,656 |
| నాల్గవ రౌండ్ | 6,139 | 4,472 |
| ఐదవ రౌండ్ | 5,259 | 3,759 |
| ఆరవ రౌండ్ | 5,853 | 4,361 |
| ఏడవ రౌండ్ | 4,373 | 3,620 |
| ఎనిమిదవ రౌండ్ | 4,925 | 3,247 |
| తొమ్మిదవ రౌండ్ | 4,401 | 4,002 |
| పదవ రౌండ్ | 3,950 | 1,992 |
| పదకొండవ రౌండ్ | 6,682 | 3,106 |
| పన్నెండవ రౌండ్ | 5,350 | 2,885 |
| పదమూడవ రౌండ్ | 4,751 | 3,488 |
| పద్నాలుగవ రౌండ్ | 4,182 | 2,965 |
| పదిహేనవ రౌండ్ | 3,095 | 2,781 |
| పదహారవ రౌండ్ | 4,491 | 4,162 |
| పదిహేడవ రౌండ్ | 4,989 | 3,388 |
| పద్దెనిమిదవ రౌండ్ | 6,373 | 4,420 |
| పదొమ్మిదవ రౌండ్ | 5,057 | 3,175 |
| ఇరువైవ రౌండ్ | 5,679 | 3,841 |
| ఇరువైఒక్కటవ రౌండ్ | 3,202 | 2,039 |

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

చింతకుంట విజయరమణారావు ఎమ్మెల్యేగా గెలవడం పట్ల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్,ఆ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య,నాయకులు పులి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎండి మున్నీర్,జనగామ రవి,సబ్బుని రాజమల్లు,అల్లం దేవేందర్,గోలి సుధాకర్,బంగారు రమేష్,మాదాసు సతీష్,శివరామకృష్ణ, శివరామ కృష్ణ,రామిడి తిరుపతిరెడ్డి,దాసరి స్వామి,పోశాల సదానందం, ఎంపిటిసి రావి సదానందం,సర్పంచ్లు ఆ రెల్లి సుజాత రమేష్,డొంకన విజయ మొగిలి,ఒరుగంటి కొమురయ్య,కొత్తూరి మొండయ్య, కలవేన రమేష్,పనాస మల్లన్న,ఎండి సజ్జు,వెలుతురు రమేష పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గెలుపుతో శ్రేణుల సంబురాలు





**గూడూరు/గంగారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపును హర్షిస్తూ ఆ పార్టీ శ్రేణులు మండలంలో ఆదివారం ఆనందోత్సాహాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. రంగులు చల్లుకొని, బాణాసంచా పేల్చి, ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గూడూరు మండలంలో మానుకోట ఎమ్మెల్యేగా మురళీనాయక్ భారీ మెజారిటీతో గెలుపు సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో, బ్రాహ్మణపల్లి వద్ద జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చారు. రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేసారు. బైక్ ర్యాలీలు నిర్వహించిన వీధుల్లో సందడి చేసారు. పార్టీ నినాదాలతో హోరెత్తించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో పాటు బుడిగె సతీష్, వేం వాసుదేవరెడ్డి, యాకుబ్‌పాషా, వేం శ్రీనివాసరెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, చిట్టె వెంకటేశ్వర్లు, బీరం శ్రీపాల్‌రెడ్డి, యాకయ్య, హెచ్చు శివకృష్ణలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**గంగారంలో..**

ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గంగారం మండలంలో ములుగు ఎమ్మెల్యేగా ధనసరి సీతక్క మరోమారు విజయం సాధించడాన్ని హర్షిస్తూ ఆదివారం ఆ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు పెద్ద ఎల్లాపురం గ్రామంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు నినాదాలు చేస్తూ విజయోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాదారపు కొముకయ్య, నాయకులు గిరిగాని శంభయ్య, గడ్డం జంపయ్య, గుండగాని శ్రీధర్, జన్ను అశోక్, బొమ్మగాని వెంకన్న, గిరిగాని ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఈటల కోటలో.. కౌశిక్ రెడ్డి పాగ..

- చిరకాల కోరిక నెరవేరిన వేళ..
- బిజెపి అభ్యర్థి ఈటలపై కౌశిక్‌రెడ్డి 17,488 ఓట్ల మెజార్టీతో గెలుపు.. సర్వత్ర సంబరాలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**







కరీంనగర్ జిల్లాలో ఉద్యమాల పురటిగడ్డగా పేరుగాంచిన హుజురాబాద్ నియోజకవర్గంలో గురువారం జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాజీ శాసనసభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్‌పై ఆదివారం లెక్కించిన ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీనితో 20సంవత్సరాల ఈటల కోటలో.. పాడి కౌశిక్‌రెడ్డి పాగ వేసారు. 15సంవత్సరాలుగా శాసనసభ్యునిగా ఒక్కసారి గెలువాలన్న పాడి కౌశిక్‌రెడ్డి చిరకాల కోరిక ఆదివారం నెరవేరింది. 2018లో పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పరాజయం పొందారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొదటి రౌండ్ నుండి చివరి 22వరకు కౌశిక్‌రెడ్డి అంచలంచెలుగా లెక్కింపులో స్వల్ప అధిక్యత చాటుతూ వచ్చాడు. బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ నాలుగు రౌండ్లలో స్వల్ప మెజార్టీ లెక్కింపులో కనిపించినప్పటికి వెనుకబడిపోయాడు. ఒక దశలో కాంగ్రెస్ పార్టీ ఒడితల ప్రణవ్‌బాబు మూడోవస్థానం నుండి రెండోవ స్థానంకు చేరుకున్నాడు. కౌశిక్‌రెడ్డి ఓట్ల లెక్కింపు వద్ద తన అనువాయులతో ఉదయం 7గంటల నుండి కరీంనగర్‌లోనే ఉండిపోయాడు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా విజయం సాధిస్తాడని, బిజెపి పార్టీ వర్గాలతో పాటు పలు సర్వే సంస్థలు హుజురాబాద్ స్థానం బిజెపి గెలుచుకుంటుందని, గంటపదంగా చెప్పారు. ఈ విషయాన్ని కౌశిక్‌రెడ్డి గురు వారం నుండి ఆదివారం ఉదయం వరకు ఎట్టి పరిస్థితులో బిజెపి వచ్చే పరిస్థితిలేదని, ఈ సారి ఒక్క సారి ప్రజలు నన్ను ఆశీర్వ దిస్తారని, 15వేల పై చిలుకు ఓట్లతో గెలుపొందుతానని చెబుతూ వచ్చారు. 5మండలాల పరిధిలోని 109 గ్రామాలలో పోలింగ్ అయిన ఓట్ల సరళిని స్వయంగా లెక్కలేసుకున్నాడు. మొతంగా దళితబంధు లబ్దిదారులు, ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న వారు కారు గుర్తుకే ఓటు వేస్తారన్న విషయం కౌశిక్‌రెడ్డిని కడదాక తీసుకువచ్చింది. 22రౌండ్లలలో ఓట్ల లెక్కింపు బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తు ఎప్పుడు మొదటి స్థానంలో స్వల్ప మెజార్టీతో కొనసాగుతూ వచ్చింది. రెండోవ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు కొనసాగుతూ రాగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ పలు రౌండ్లు ముగిసేప్పటికి మూడోస్థానంలో ఉండిపోయారు. ఇల్ల ందకుంట, కమలాపూర్ మండలాల లెక్కింపు సమయంలో మూడోస్థానంలో ఉన్న ఈటల రెండోవ స్థానంలోకి వచ్చాడు. అయినప్పటికి బిఆర్ఎస్ అభ్యర్థి కారు గుర్తును దాటి ఈటల ఇక ఆధిక్యతనంపాదించలేకపోయారు. 22వ రౌండ్ ముగిసిన సమయంలో ఈటల రెండోవ స్థానంలో ఉండిపోయారు. మూడోవస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు ఉండిపోయారు. మొత్తం ఓట్లలో బిఆర్ఎస్ అభ్యర్థికి కౌశిక్‌రెడ్డికి 80వేల 3 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 330వచ్చాయి. బిజెపి అభ్యర్థి ఈటల రాజేం దర్‌కు మొత్తం ఓట్లు 62వేల 845 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 615 వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబుకు మొత్తం ఓట్లు 52వేల 461 ఓట్లు రాగ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 703 వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి 17వేల 488 ఓట్ల మెజార్టీతో గెలిపొం దినట్లు ఎన్నికల అధి కా రులు ఫలి తాలు ప్రకటించి, అనం తరం గెలు పొందిన దృవీకరణ పత్రా లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు కౌశిక రెడ్డికి అందజేసారు.





## గూడూరు మండలంలో కాంగ్రెస్ ఆధిక్యం

**గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సంబంధించి గూడూరు మండలంలో కూడా అందరు అంచనా వేసినట్లుగానే కాంగ్రెస్‌పార్టీ ఆధిక్యం సాధించింది. ఓట్ల లెక్కింపు తర్వాత వెలువడిన మానుకోట నియోజకవర్గ ఫలితాల ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌కు గూడూరు మండలం 7062 ఓట్ల మెజారిటీ ఇచ్చింది. మండలంలో 39 గ్రామపంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన 51 పోలింగ్ కేంద్రాల్లో నవంబర్ 30న జరిగిన పోలింగ్‌లో 39487 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో మానుకోట ఎమ్మెల్యేగా మురళీనాయక్ భారీ మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపులో నాలుగు గ్రామాలు మినహా గూడూరు మండలంలోని దాదాపు అన్ని గ్రామాలు పాలు పంచుకున్నాయి. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం మండలం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌కు 12520 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ అభ్యర్థి మురళీనాయక్‌కు 19582 ఓట్లు పోలయ్యాయి(పోస్టల్ బ్యాలట్లు కాక). అదేవిధంగా మండలానికి చెందిన బిజెపి అభ్యర్థి హుసేన్‌నాయక్‌కు 4953 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి రమేష్‌నాయక్‌కు 1178 ఓట్లు పోలయ్యాయి. మండలంలోని కోబల్‌తండా, ఊట్ల, ఎర్రకుంటతండా గ్రామాలు బిఆర్ఎస్‌కు ఆధిక్యాన్నిచ్చాయి. ఇదిలా ఉండగా మండలంలోని రాములుతండాలో ఇండిపెండెంట్ అభ్యర్థి రమేష్‌నాయక్‌కు అధిక ఓట్లు పోలయ్యాయి. ఇదిలా ఉండగా కొల్లాపురంలోని 110వ బూత్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు 283 చొప్పున సమాన ఓట్లు పడడం విశేషం!

## విజయ రమణారావు గెలుపుపై సంబరాలు



**ఎలిగేడు, ప్రభాతవార్త :**

పెద్దపల్లి శాసనసభ్యుడిగా చింతకుంట విజయరమణారావు భారీ మెజార్టీతో గెలవడంపై ఎలిగేడు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంబరాలు చేసుకొని పంపిణీ చేశారు. పదిసంవత్సరాలుగా విజయ రమణారావు గెలుపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గెలుపు పై ఆనందం వ్యక్తిం చేస్తూ పెద్ద ఎత్తున టపాకల్ పీల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు సింధుజ, గొల్లె కావేరి, ఎల్లవ్వ అర్చనపెల్లి వెంకటేశ్వరరావు, శ్వేత, సంతోష్‌రావు, ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, నాయకులు సత్యం, వెంకటేష్, అమ్ముల శ్రీనివాస్, అమ్ముల రమేష్, మామిడాల రమేష్, సత్యనారాయణ, పర్శారాములుగౌడ్ పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చరిత్రను తిరగరాసిన యశస్వినిరెడ్డి

### 26ఏళ్ల యశస్వినిరెడ్డి చేతిలో మంత్రి ఎర్రబెల్లి ఓటమి
### మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ ప్రవీణ్‌రావు

పెద్దవంగర,డిసెంబర్3,ప్రభాతవార్త

పెద్దవంగర మండలంలోని అన్నిగ్రామాలలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గంలో 40ఏళ్ల ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయ చరిత్రను కూకటి వేళ్లతో పెకిలించిన ఘనత ఝాన్సీ యశస్వినిరెడ్డిదే అని మాజీ జెడ్పిఫ్లోర్‌లీడర్ నెమరుగొమ్ముల ప్రవీణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన రాజకీయ నాయకుడికి పాలకుర్తి ప్రజలు స్వస్తిపలికారు. గత 35ఏళ్ల నుండి విదేశాలలో ఉన్న ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అమెరికాలో ఉంటూ తన పుట్టిన గడ్డకు న్యాయం చేయాలని ఆకాంక్షతో పాలకుర్తి నియోజకవర్గంలో తన వారసురాలైన యశస్వినిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దించి ఎర్రబెల్లి దయాకర్‌రావు రాజకీయ భవిష్యత్తును, ఆయన నీచ రాజకీయాలకు చరమగీతం పాడేవరకు మడిమ తిప్పకుండా మళ్లీ చూడకుండా ఝాన్సీ యశస్విని రెడ్డి ప్రచారాన్ని కొన సాగించారు. పాలకుర్తి కష్ట సుఖాలకు అద్దంపట్టేవిధంగా వారి అత్త మామల సేవలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాజకీయ కాలకేయుడైన ఎర్రబెల్లి దయాకర్ రావును ఎదిరించి నిలబడి గెలుపు దుందుభి మోగించిన మన సమ్మక్క సారలక్క అయిన ఝాన్సీ యశస్వినిరెడ్డిలు పాలకుర్తి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని సోమయ్య తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం సైనికుల్లాగా సమిష్టిగా కృషిచేసిన నాయకులు, కార్య కర్తలకు, అభి మానులకు పేరుపేరునా కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు, గ్రామ నాయకులు, పార్టీశ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సునామికి బిఆర్ఎస్ గల్లంతు

### -మార్పు కోరుకున్న మానుకోట నియోజకవర్గ ప్రజలు
### -భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి మురళినాయక్ గెలుపు
### -ఎవరికి వారే సైనికుల్లా పనిచేశారు
### -మానుకోటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చింది

మహబూబాబాద్,డిసెంబర్3,ప్రభాతవార్త

గత కొన్నిరోజుల నుండి ఉత్కంఠతో ఎదురు చూసిన ఫలితాలు రానే వచ్చాయి. మహబూ బాబాద్ నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఆదివారం చేపట్టిన కౌంటింగ్‌లో మొత్తం 21రౌండ్‌లలో ప్రతి రౌండ్‌లో మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి దూసుక పోయింది. దీంతో కాంగ్రెస్ పార్టీ వర్గాల హర్షా తిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మానుకోటలో మళ్లీ పూర్వవైభవం వచ్చిందని ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్‌పార్టీ గెలుపులో ప్రజలందరు ఎవరికి వారే సైనికుల్లా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చారు. కాంగ్రెస్ అభ్యర్థి భూక్య మురళినాయక్‌కు 116644 ఓట్లు రాగా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్‌కు 66478ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి జాటోతు హుస్సెన్ నాయక్‌కు 17038ఓట్లు వచ్చాయి. కాగా కాంగ్రెస్ అభ్యర్థి 50166ఓట్ల మెజార్టీతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనంతరం నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అలివేలు నుండి గెలుపు ధృవ పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు మానుకోట టికెట్ ఇప్పించి గెలుపుకొరకు అహర్ని శలు కృషిచేసిన జిల్లా డిసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, అదేవిధంగా రాష్ట్ర నాయకులకు, సిపిఐ, టిజెఎసి, వైఎస్సార్‌టిపి, టిడిపి నాయకలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రజలను ప్రలోభాలకు గురిచేసి డబ్బు, మద్యం వెదజల్లినా ప్రజలు నావెంటే ఉన్నారని అన్నారు. ఎన్నికలకు కొద్దిరోజుల సమయం ఉండడంతో అందరిని కలువ లేకపో యానని అయినా అందరు నన్ను దీవించి గెలిపించారని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మానాన్న జెడ్పిటిసిగా ఉన్నప్పుడు వారు ఎలాంటి అవినీతి లేకుండా పరిపాలన అందించినందున నా సతీమణి ఉమ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మహబూ బాబాద్ మున్సిపాలిటిని ఎంతగానో అభివృద్ధి చేసిందని అవినీతికి తావులేకుండా పరిపాలన అందించిందని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిలను వెంటనే తూచాతప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు.






# ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

మొదటి పేజి తరువాయి

జిల్లా పరిధిలోని 106 వరంగల్ (తూర్పు) నియోజకవర్గంతో పాటు జిల్లా పరిధిలోని వర్ధన్నపేట, నర్సంపేటలకు చెందిన స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల అబ్జర్వర్, ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నేడు ఉదయం 6 గంటలకు తెరవడం జరిగిందని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, 8.30కు ఈవిఎంల లెక్కింపు చేపట్టడం జరిగిందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు పరిశీల కులుగా షణ్ముగ రాజన్‌ను నియమించడం జరిగిన నేపథ్యంలో వారి ఆధ్వర్యంలో తొలిరౌండ్ లెక్కింపు నుంచి గెలుపొందిన అభ్యర్థికి ధృవ పత్రం అందజేసే వరకు వెన్నంటే ఉండి సమీక్షించడం జరిగిందన్నారు. పర్యవేక్షిస్తూ రౌండ్ రౌండ్‌కు తగు సలహాలు, సూచనలు ఇస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి పరిశీలకులు వివ రించడం జరిగిందన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత తీసుకో వాల్సిన చర్యలపై సంబంధిత రిటర్నింగ్ అధికారులతో కూడా సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందని, విని యోగించిన వివి ప్యాట్‌లను వాటి వాటి నుండి ఓటు వేయడం ద్వారా లభించిన ఓటు స్లిప్పులను విడదీసి పోలింగ్ కేంద్రాల వారీగా బ్లాక్ కవర్‌లో ఉంచి ఈవిఎంలను జిల్లా వేర్‌హౌస్ గోడౌన్ నెంబర్ 12లో భద్రపరుచుటకు ఆదే శించడమే కాకుండా విని యోగించిన ఈవిఎం లను బ్యాలెట్ యూనిట్లను కౌటింగ్ కేంద్రాలలో ఉంచి కలెక్టర్ ఆధీనంలో ఉన్న స్ట్రాంగ్ రూంకు తరలించడం జరు గుతున్నాయని తెలిపారు. ఎన్నికలు సమర్థ వంతంగా నిర్వహించ డానికి సహకరించిన పోలీసులు, అధికారులు, సిబ్బంది, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికే యులకు అందరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మంత్రిని మట్టికరిపించిన యశస్వనీరెడ్డి

తొర్రూరు,డిసెంబర్ 1, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా కాంగ్రేస్ పార్టీనుండి బరిలో దిగిన యువ నాయ కురాలు యశస్వనీరెడ్డి,ఇప్పటి వరకు ఓటమి ఎరుగని నాయ కుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్య ర్థిగా, నేటి వరకు మంత్రిగా ఉన్న ఎర్రబెల్లి దయా కర్‌రావును 46వేల 402ఓట్లతో ఓడించి చరిత్ర సృష్టించడమే కాకుండా,పాలకూర్తి నియోజకవర్గంలో మెట్టమెదటి మహిళా అభ్యర్దిగా చరిత్ర సృష్టించారు.కాగ నియోజక వర్గంలో బరిలో ఉన్న కాంగ్రేస్ అభ్యర్థి యశస్వనీరెడ్డికి 1లక్ష 24వేల 237 ఓట్లు రాగ,బిఅర్ఎస్ అభ్యర్ధి దయాకర్ రావుకు 77867 ఓట్లు రాగ,బిజేపి అభ్యర్థికి 2920 ఓట్లు వచ్చాయి.



## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### ములుగు ఎస్పీ గౌస్ ఆలం

ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :



నేడు ములుగు జిల్లా పరిధిలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడు కలకు అనుమతులు లేవని సూప రింటెంట్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలు బడుతున్న వేళ ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ములుగు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను, బాణా సంచా కాల్చడం, డిజే వినియోగం, ద్విచక్ర ర్యాలీలు, ఇతర ర్యాలీలు, గుంపులుగా తిరగడం నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో మెలగాలని ఎస్పీ సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### - నా విజయం మీదే..
### - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి

పాలకుర్తి, డిసెంబరు3 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు తనను గెలిపించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి అభినందనలు తెలియచేశారు. ఆదివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై 47,131ఓట్ల మెజార్టీతో గెలుపొందినందుకు మండలకేంద్రంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం విజయానందంలో యశస్వినిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికాంలోకి తెచ్చాయని, పార్టీనాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు వారి కష్టసుఖాలలో అండగా ఉంటానన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల అత్యూత్సాహమే కొంప ముంచిందా?

### మందీ మార్బలం సీతక్క చరిస్మాముందు పని చేయలే
### ములుగులో కోట్లు కుమ్మరించినా ఫలితం లేదు
### క్లస్టర్‌లు, ఇంచార్జిలే బీఆర్ఎస్‌ను దెబ్బ తీశాయి

మంగపేట డిశంబర్3, ప్రభాతవార్త

మంగపేట మండలంలో బీఆర్ ఎస్ పార్టీలో నాయకుల అత్యుత్సాహమే ఆపార్టీ కొంప ముంచిందా? మందీ మార్బలంతో ఎత్తులు, పైఎత్తులు వేసినా సీతక్క చరిస్మా ముందు అవి ఏమీ పని చేయచేయ లేదు, క్లస్టర్‌లు, ఇంచార్జులే బీఆర్ఎస్ ఓటమికి కారణంగా చెప్తున్నారు. కేసీఆర్ ములుగు జిల్లా పై ప్రత్యేక దృష్టి సారి ంచినా, నాయకులు కోట్లు కుమ్మరించినా ఉపయోగం లేకుండా పోయింది. గతంలో కన్నా ఈఎన్నికల్లో సీతక్క అధిక మెజారిటీ సాధించారు. మంగపేట మండలంలో బిఆర్ఎస్ నాయకులు అత్యుత్సాహం ఓటర్లకు కోపం తెచ్చేలా చేశాయి. మండలంలో బీఆర్ఎస్‌కు మైనస్ ఉన్నా సర్వేలు తెలిపినా దాన్ని వారు పెద్దగా పట్టించుకో లేదు ఒక బీఆర్ఎస్ నాయకుడి ఇంటిపై దాడికి ఓటర్లు వెళ్ళారు అంటే వాళ్ళ పరిస్థితికి నిదర్శనం. ఓటర్లకు పంచాల్సిన డబ్బులను ఇవ్వలేదని ఓటు వేసేది లేదని బహిరంగంగా ఆంధోళనకు దిగారు. చాలా మంది నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతామని ఇవ్వ లేదని ఓటర్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయలేదని మాడబ్బులు నాయకులు నొక్కేశారని ఓటర్లు గ్రామాల్లో బహిరంగంగా తెలుపుతున్నారు. మండలంలో కొందరు క్లస్టర్‌లు, ఇంచార్జులు, నాయకులు చేతివాటం చూపించారని అందుకే అధికార పార్టీకి ఓట్లు వేయలేదని మండలంలో ప్రచారం జరుగుతుంది. నాయకుల్లో మార్పు రాకుంటే ఇదే పరిస్థితి ఎదురవుతుందని మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.